RNI NO. TELTEL/2021/81092 | Published from Jagtial | Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 160 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com
శుక్రవారం 7, అక్టోబర్ 2022



బంగారు భారతంలో సస్యశ్యామల భారతావని బంగారు బతుకమ్మ 5లో




కేంద్ర ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ తీర్మానం 5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



# బిఆర్ఎస్‌గా మారిన టీఆర్ఎస్

- ఏకగ్రీవ తీర్మానం చేసిన పార్టీ సర్వసభ్య సమావేశం
- జాతీయరాజకీయాల్లో ప్రవేశానికి నాంది పలికిన కెసిఆర్
- ఇక దేశానికి తెలంగాణ మోడల్ అంటూ ప్రకటన
- అదే తమన నినాదం..అదే విధానం అని వెల్లడి
- తెలంగాణ అంతా అభివృద్దే..అభివృద్ధి అంటూ ఉద్ఘాటన
- తెలంగాణ భవన్‌లో సర్వసభ్య సమావేశంలో కెసిఆర్ ప్రకటన

**హైదరాబాద్,అక్టోబర్6(ప్రజామంటలు):** తెలంగాణ మోడల్ పేరుతో అభివృద్ధి మంత్రం పఠిస్తూ వచ్చిన సిఎం కెసిఆర్ ..తన రాజకీయ పార్టీ టిఆర్ఎస్‌ను ఇక బిఆర్ఎస్‌గా మారుస్తూ జాతీయ రాజకీయ యవనికపై ప్రవేశించారు. రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడిందని ప్రకటించారు. దసరా శుభ ఘడియల్లో కొత్త జాతీయ పార్టీగా బిఆర్ఎస్ ఆవిర్భవించింది. దేశ ప్రజల అభ్యున్నతిని కాంక్షిస్తూ తెలంగాణ సీఎం కేసీఆర్ నూతన జాతీయ పార్టీని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరునే భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ ఆయన అధికారిక ప్రకటన చేశారు. టీఆర్ఎస్ పేరును మారుస్తూ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పార్టీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు 283 మంది టీఆర్ఎస్ ప్రతినిధులు ఆ తీర్మానంపై సంతకం చేశారు. దీంతో 21 ఏండ్ల టీఆర్ఎస్ ప్రస్థానం ముగిసిందనే చెప్పాలి. సుమారు 8 రాష్ట్రాలకు చెందిన నేతలు కూడా టీఆర్ఎస్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు.


తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని జాతీయ పార్టీగా మారుస్తూ.. ఆ పార్టీ సర్వసభ్య సమావేశంలో 283 మంది ప్రతినిధులు ఆమోదం తెలిపారు. అనంతరం బుధవారం దసరా శుభఘడియల్లో మధ్యాహ్నం 1.19 గంటలకు టీఆర్ఎస్‌ను భారత్ రాష్ట్ర సమితిగా పేరు మారుస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. పార్టీ ప్రతినిధులు, ఇతర రాష్ట్రాల నుంచి నేతల సమక్షంలో పార్టీ పేరును గులాబీ నాయకుడు వెల్లడించారు. అంతకు ముందు దేశ రాజకీయాల్లోకి ఎందుకు వెళుతున్నామో వివరించారు. దేశ ఆర్థిక పరిస్థితులు, జీడీపీ, గడిచిన 8 సంవత్సరాల్లో వృద్ధి రేటు ఎలా దెబ్బతిన్నదో వివరించారు. దేశంలో ఎన్నో వనరులు ఉన్నా.. ఇంకా అభివృద్ధి జరుగని నేపథ్యాన్ని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సమావేశంలో పార్టీ పేరు మార్పుపై తీర్మానాన్ని ప్రవేశపెట్టగా.. సర్వసభ్య సమావేశం ఆమోదముద్ర వేసింది. తర్వాత తీర్మానంపై కేసీఆర్ సంతకాలు చేశారు. అయితే, పార్టీ పేరు మార్పుపై సీఎం కేసీఆర్ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర సమితి జనరల్ బాడీ సమావేశంలో భారత్ రాష్ట్ర సమితిగా సవరణ చేస్తూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని, అలాగే పార్టీ రాజ్యాంగాన్ని సవరించినట్లు వివరించారు. మరో వైపు పార్టీ సీనియర్ నేత వినోద్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డితో పాటు లీగల్ బృందం గురువారం ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌ను కలువనున్నట్లు తెలుస్తున్నది. తీర్మానం కాపీని ఎన్నికల అధికారులకు ఇవ్వనున్నారు. ఆ తర్వాత ఎన్నికల కమిషన్ పార్టీ పేరు మార్పునకు సంబంధించి ప్రక్రియ ప్రారంభించనున్నది. ఎన్నికల కమిషన్ బీఆర్ఎస్ పార్టీ పేరుకు సంబంధించి నిర్దిష్ట గడువుతో అభ్యంతరాలు కోరే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం ఎన్నికల సంఘం అధికారికంగా భారత్ రాష్ట్ర సమితి పార్టీ పేరుపై అధికారికంగా ప్రకటించనున్నది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉంటూనే దేశమంతా పర్యటిస్తాను.. కార్యక్షేత్రం వదలనని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానం అక్కర్లేదని తేల్చిచెప్పారు. ఉజ్వల భారతం తయారు కావాల్సిన అవసరమున్నది. మన దేశంలోని వనరులు, మన దేశంలోనే వాడితే అమెరికా కంటే గొప్పగా అభివృద్ధి చెందుతామని పేర్కొన్నారు. మనకు ఇంకా మంచి సమయం - మిగతా 2లో

## దేశంలో గెలవాల్సింది పార్టీలు కాదు..ప్రజలు

- ప్రజలు గెలిచే పంథాను పార్టీలు అనుసరించాలి
- మిషన్ భగీరథ దేశానికి మార్గదర్శిగా నిలిచింది
- వ్యవసాయంలో తెలంగాణ కొత్త ప్రమాణాలు
- మునుగోడులో విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు
- బిఆర్ఎస్ ప్రకటన సందర్భంగా కెసిఆర్ వివరణ

**హైదరాబాద్,అక్టోబర్6(ప్రజామంటలు):** తెలంగాణను ఏ విధంగానైతే అభివృద్ధి చేసు కొన్నామో.. అదే విధంగా దేశాన్ని బాగుచేసు కొనేందుకు కదులుదామని టీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు చెప్పారు. 'మన పార్టీ పేరు ఇకపై భారత్ రాష్ట్ర సమితి' అని ఉద్ఘాటించారు. ఇదే పేరుపై జాతీయ స్థాయిలో కార్యక్రమాలు - మిగతా 2లో





## ఫ్రెంచ్ రచయితకు సాహిత్యంలో నోబెల్

- ఎర్నాక్స్‌ను వరించిన నోబెల్ పురస్కారం

**స్టాక్‌హోం,అక్టోబర్6(ప్రజామంటలు):** సాహిత్య రంగంలో ఈ ఏడాది నోబెల్ అవార్డును ఫ్రెంచ్ రచయిత అనీ ఎర్నాక్స్(82) దక్కించుకున్నారు. వ్యక్తిగత జ్ఞాపకశక్తి మూలాలపై చేసిన ఎర్నాక్స్ చేసిన కృషికి ఈ పురస్కారం అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. ఈ మేరకు నోబెల్ కమిటీ ప్రకటించింది. అత్యంత ధైర్యం, కచ్చితత్వంతో వ్యక్తిగత జ్ఞాపకశక్తి మూలాలపై - మిగతా 2లో



## హిమాచల్‌లో ఎయిమ్స్ ప్రారంభించిన మోడీ

**సిమ్లా,అక్టోబర్6(ప్రజామంటలు):** గత ఎనిమిదేళ్ళలో దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా అభివృద్ధిని తీసుకెళ్ళామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దసరా రోజు ఆయన హిమాచల్ ప్రదేశ్ లోని బిలాస్ పూర్ లో ఎయిమ్స్ ను ప్రారంభించారు. రాష్ట్రంలో మొత్తం 3,650 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మోడీ మాట్లాడారు. గ్రీన్ ఎయిమ్స్ గా దీన్ని తీర్చిదిద్దుతామనీ... హిమాచల్ ప్రదేశ్ ను మెడికల్ టూరిజంకు అడ్డాగా మారుస్తామని చెప్పారు. కార్యక్రమంలో హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ తో పాటు బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా కూడా పాల్గొన్నారు.

## కేసీఆర్ ఎందుకు కొత్త పార్టీ పెడుతున్నారో..?

- కొడుకును సిఎం చేయడానికే ఈ యత్నాలు
- సొంత విమానం కెఎ పాల్ తరవాత కెసిఆర్‌కే
- వీరిద్దరి మధ్య ఏదైనా బంధం ఉందా
- దేశాన్ని దోచుకునే కుట్రలో భాగమే కొత్త పార్టీ
- తెరాస ఇక దివాళా కంపెనీ అన్న బండి సంజయ్



**హైదరాబాద్,అక్టోబర్6 (ప్రజామంటలు):** కేసీఆర్ ఎందుకు కొత్త పార్టీ పెడుతున్నా రని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రకటించిన పార్టీకి జెండా లేదు, ఎజెండా లేదన్నారు. భారత్ రాష్ట్ర సమితి అంటే అర్థమేంటో సీఎం కేసీఆర్ చెప్పాలని సూచించారు. కొడుకును సీఎం చేయడానికే కేసీఆర్ కొత్త పార్టీ పెట్టారని అన్నారు. - మిగతా 2లో

## మనుషుల మధ్య ప్రేమకోసమే అలయ్‌బలయ్

- పరస్పర అవగాహన కోసం ఏటా కార్యక్రమం
- ఉత్సాహంగా సాగిన అలయ్‌బలయ్
- పాల్గొన్న చిరంజీవి తదితరులు
- పోతరాజులతో కలసి స్టెప్పులేసిన విహెచ్
- ఆకట్టుకున్న తెలంగాణ వంటకాలు



**హైదరాబాద్,అక్టోబర్6(ప్రజామంటలు):** మనుషుల మధ్య స్నేహం విస్తరించాలని, మనసుల్లో కల్మషం తొలగాలన్న సంకల్పంతోనే ఏటా అలయ్ బలయ్నిర్వహిస్తున్నట్లు హిమాలచల్ గవర్నర్ దత్తాత్రేయ ప్రకటించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటే కల్మషాలు తొలగిపోతయాని అన్నారు. అంతదరం ఒక్కటే.. అందరం కలసి ఉండాలన్న సంకల్పంఒతనే దీనిని చేపట్టామని అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదా నంలో అలయ్.. బలయ్ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్ - మిగతా 2లో



## తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసిన కెసిఆర్

- తెలంగాణ పదం వినిపించకుండా కుట్ర
- మండిపడ్డ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్6(ప్రజామంటలు):** తెలంగాణ అస్థిత్వాన్ని సీఎం కేసీఆర్ చంపేశారని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి - మిగతా 2లో

## ప్రజానాడి






## మాండ్యలో కొనసాగిన రాహుల్ యాత్ర

- జోడో యాత్రలో తనయుడితో కలిసి నడిచిన సోనియా

**బెంగళూరు,అక్టోబర్6(ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కర్నాటకలో సాగుతోంది. రెండ్రోజుల విరామం అనంతరం గురువారం మాండ్యలో మొదల య్యింది. గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పాల్గొన్నారు. అనారోగ్యంతో చాలా కాలంగా బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉన్న సోనియాగాంధీ గురువారం మాండ్యాలో కాంగ్రెస్ కార్యకర్తలు వెంటరాగా తనయుడు రాహుల్ తో కలిసి నడిచారు. బుధవారం బేగూర్ గ్రామంలోని దేవాలయాన్ని సోనియా సందర్శించారు. తమిళనాడు రాష్ట్రంలోని - మిగతా 2లో






### తమిళనాడుకు చెందిన విసికే, బిఆర్ఎస్‌లో విలీనం...

## మరో 3 పార్టీలు రెడీ?

**హైదరాబాద్,అక్టోబర్6 (ప్రజామంటలు):** కెసిఆర్ ప్రారంభించిన భారత్ రాష్ట్ర సమితి జాతీయ పార్టీలో తమిళ నాడుకు చెందిన విదుతలై చిరుతైగల్ కట్చి (లిబరేషన్ పాంథర్ పార్టీబీ విసికే ) విలీనం కానుంది. ఈ మేరకు అధికార ప్రకటన రావాలి. ఈ పార్టీ తమిళనాడులోని చిదంబరం పార్లమెంట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. మతతత్వాన్ని, అగ్రవర్ణ ఆధిపత్యాన్ని ఈ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది. దళిత,బహుజన వాడాలను తలకెట్టుకొన్న ఈ పార్టీ ఎన్నో వివాదాలలో తలదూర్చింది. తమిళ జాతీయవాదాన్ని గౌరవిస్తున్న ఈ పార్టీ బి ఆర్ ఎస్ లో విలీనం అవుతుంది.

అలాగే కర్ణాటక, మహారాష్ట్రాలకు చెందిన మరో రెండు చిన్న పార్టీలు భారత్ రాష్ట్ర సమితిలో విలీనం కానున్నాయి.

**తమిళనాడులోని విసికే పార్టీ నేపథ్యం :**

గతంలో దళిత్ పాంథర్స్ ఆఫ్ ఇండియా లేదా దళిత్ పాంథర్స్ ఇయ్యక్కం (దళిత్ పాంథర్స్ మూవ్‌మెంట్ abbr. డి పి ఐ ) అనేది ఒక భారతీయ సామాజిక ఉద్యమం మరియు - మిగతా 2లో



## బిజెపిని ఓడించేందుకు మునుగోడు ఓ అవకాశం

- దేశ సమగ్రతకు భంగం కలిగించేలా నిర్ణయాలు
- లెఫ్ట్ నేతలతో భేటీలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**నల్లగొండ,అక్టోబర్6(ప్రజామంటలు):** బిజెపిని ఓడించేందుకు మునుగోడు ఉప ఎన్నిక ఒక అవకాశంగా వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగే రీతిలో నిర్ణయాలు తీసుకుంటున్న బీజేపీని నిలువరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. విపక్షాల గొంతులు నొక్కేందుకే బీజేపీ ఆధ్వర్యంలోనీం - మిగతా 2లో



## మాండ్యలో కొనసాగిన
# రాహుల్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)
కన్యాకుమారి నుంచి సెప్టెంబరు 7వతేదీన ప్రారంభించిన భారత్ జోడో యాత్ర గత నెల 30వతేదీన బీజేపీ పాలిత కర్ణాటకలోకి ప్రవేశించింది. సోనియా గాంధీ మైసూరు రాకతోపాటు ఆయుధ పూజ, విజయదశమి సందర్భంగా రెండు రోజులపాటు విరామం ఇచ్చారు. రాహుల్ పాదయాత్రలో సోనియా పాల్గొనడం తమ కర్ణాటక రాష్ట్రానికి గర్వకారణమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డీకే శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా బిజెపి దుకాణం బంద్ అయి... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని శివకుమార్ వ్యాఖ్యానించారు.

## తమిళనాడుకు చెందిన విసికే, బిఆర్ఎస్‌లో విలీనం...
# మరో 3 పార్టీలు రెడీ?

(మొదటి పేజీ తరువాయి)
పోరాటాన్ని కోరుకునే రాజకీయ పార్టీ. కుల ఆధారిత వివక్ష కు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇది ప్రస్తుతం విసికే గా కొనసాగుతుంది. ఈ పార్టీ తమిళ జాతీయవాదానికి కూడా బలమైన ప్రాధాన్యతనిస్తుంది. దీని ఛైర్మన్ థోల్. తిరుమావళవన్, చెన్నైకి చెందిన న్యాయవాది. ప్రధాన కార్యదర్శి రచయిత రవికుమార్.

**తమిళనాడులో విసికే పుట్టుక**

దళిత్ పాంథర్స్ ఉద్యమం 1982లో తమిళనాడులోని మధురైలో ఏర్పడింది. కుల దురాగతాల నుండి దళితులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఈ బృందం కనుగొనబడింది. ఏ. మలైచామి నాయకత్వంలో అసంతృప్త దళితులు స్థాపించారు. ఈ పార్టీ దళిత్ పాంథర్స్ ఆఫ్ ఇండియా నుండి ప్రేరణ పొందింది, ఇది బ్లాక్ పాంథర్ పార్టీచే ప్రేరణ పొందిన మహారాష్ట్రలో 1970లలో ఏర్పడిన సామాజిక ఉద్యమం, యునైటెడ్ స్టేట్స్‌లో జాతి వివక్షను ఎదుర్కోవడానికి ప్రయత్నించిన సోషలిస్ట్ ఉద్యమాల స్ఫూర్తితో ఈ పార్టీ ఏర్పడ్డది.

1989లో దళిత్ పాంథర్స్ ఆఫ్ ఇండియా (డిపిఐ) వ్యవస్థాపకుడు మరణించిన తర్వాత తిరుమావళవన్ నాయకుడయ్యాడు. 1990లలో వివక్ష మరియు కుల ఆధారిత హింసను ఎత్తిచూపుతూ పార్టీ అభివృద్ధి చెందింది. 1999లో తొలిసారిగా వీసీకే ఎన్నికల్లో పోటీ చేసింది. ప్రతి ఎన్నికల్లోనూ వీసీకే వేర్వేరు ఎన్నికల గుర్తులను కేటాయించారు. 2014లో మద్రాస్ హైకోర్టు తమ ఎన్నికల గుర్తుగా నక్షత్రం కోసం వీసీకే చేసిన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

**పార్టీ సూత్రాలు**

తమిళ ప్రజల మధ్య విభేదాలను తొలగించడం, సమాజంలోని సామాజికంగా, ఆర్థికంగా బలహీన వర్గాలను పైకి తీసుకురావడమే పార్టీ ప్రధాన లక్ష్యం. తమిళ ఈలంలోని తమిళ ప్రజల స్వాతంత్ర్య ఉద్యమానికి, అలాగే విదేశాలలో నివసిస్తున్న తమిళ ప్రజల భద్రతకు పార్టీ మద్దతు






ఇచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో వేలాది మంది అమాయక తమిళ ప్రజలను హతమార్చారని ఆరోపించినందుకు మహీందా రాజపక్సపై యుద్ధ నేరాలు మోపాలని కూడా పార్టీ డిమాండ్ చేసింది. మే 2012లో భారత పార్లమెంటులో, తిరుమావళవన్ ఇతర నాయకులతో కలిసి అంబేద్కర్ కార్టూన్ సమస్యను లేవనెత్తారు, ఇది పార్లమెంటులో వివాదానికి దారితీసింది.

2016 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు, తిరుమావళవన్ డిఎంకె, ఎఐఎడిఎంకె, బిజెపి మరియు పిఎంకెతో పాటు ఏ పార్టీతోనైనా సంకీర్ణాన్ని ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు.

**తమిళ ఈలం**

గతంలో విసికె, డి ఎం కె , డికె, ఎన్ టి కె లతో కలిసి తమిళ్ ఈలం మద్దతుదారుల సంస్థ (టెసో)ని ఏర్పాటు చేసింది మరియు ఎల్ టిటిఈ మరియు శ్రీలంక ప్రభుత్వానికి మధ్య జరిగిన యుద్ధంలో శ్రీలంక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన యుద్ధకాల నేరాలపై ఆధారాలతో కూడిన విచారణకు డిమాండ్ చేస్తూ నిరసనలను ప్రదర్శించింది. వేలాది మంది అమాయక తమిళ ప్రజలను క్రూరంగా ఎదుర్కొన్నారు. యుద్ధ సమయంలో చిత్రహింసలు మరియు హత్యలు. అనేక దేశాలు యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్‌లో శ్రీలంక ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేశాయి. శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాజపక్సేపై యుద్ధ నేరాలకు పాల్పడ్డారని విసికే డిమాండ్ చేసింది. శ్రీలంక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా ప్రజలకు అసౌకర్యం కలిగించినందుకు ఆ పార్టీకి చెందిన చాలా మందిని తమిళనాడు పోలీసులు అరెస్టు చేశారు. భారతదేశంలో ఎల్ టిటిఈ నిషేధించబడినందున, ఎల్ టిటిఈ, దాని నాయకుడు ప్రభాకరన్‌కు మద్దతు ఇచ్చినందుకు పార్టీ తీవ్రంగా విమర్శించబడింది.

విసికె తమిళ జాతీయవాదాన్ని ప్రోత్సహిస్తోంది మరియు నిషేధిత గ్రూప్ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంకు మద్దతిస్తోందని ఆరోపించింది. ప్రధాన తమిళ రాజకీయ పార్టీలు డీఎంకె మరియు ఏఐఏడీఎంకె రెండూ ఎల్ టిటిఈ కి పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ,విసికే తన పార్టీ పోస్టర్లలో బహిరంగంగా ఎల్ టి టి ఈ నాయకుడికి మద్దతు ఇస్తున్నట్లు ఆరోపించింది. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యలో ఎల్టీటీఈ ప్రమేయం ఉందని ఆరోపణలు వచ్చాయి. ప్రధాన తమిళ పార్టీలైన ఎన్‌టికె, ఎండిఎంకె, పిఎంకె, ఎన్ఎంకె, ఎఐఎడిఎంకె, డిఎంకెలతో పాటు రాజీవ్ గాంధీ హత్య నిందితులను విడుదల చేయాలని విసికే పార్టీ డిమాండ్ చేసింది.

గతంలో ఎన్నో వివాదాలలో ఈ పార్టీ నాయకులు ఇరుక్కున్నారు. మొన్నటి పి ఎఫ్ ఐ నిషేధాన్ని కూడా ఈ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. దేశంలో హిందుత్వ పార్టీలే మతఘర్షణలకు కారణమని వీరి ఆరోపణ.

# బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)
ఉన్నది. మనం దేశవ్యాప్తంగా విస్తరిస్తామని మొట్టమొదటి కార్యక్షేత్రంగా మహారాష్ట్రను ఎంచుకుంటున్నట్లు కూడా ప్రకటించారు. జాతీయ పార్టీకి అనుబంధ రైతు సంఘటన ను మొదట మహారాష్ట్ర నుంచే ప్రారంభిస్తామని కేసీఆర్ తెలిపారు. భారత్ రాష్ట్ర సమితి పార్టీ ప్రకటన సందర్భంగా తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో సర్వసభ్య సమావేశం సందర్భంగా కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణ వల్ల దేశానికి మంచి జరిగితే అది దేశ చరిత్రలో స్థిరస్థాయిలో నిలిచిపోతుం దన్నారు. దళిత ఉద్యమం, రైతు ఉద్యమం, గిరిజన ఉద్యమం ద్వారా వీటిని ప్రధాన ఎజెండాగా తీసుకోని ముందుకు సాగుతామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అనేక సామాజిక రాజకీయ రుగ్మతలను తొలగి స్తామని, ఇప్పటికే తెలంగాణ ఆచరించి దేశానికి చూపించిందని ప్రకటించారు. పరిస్థితులను ఎప్పటి కప్పుడు బేరీజు వేసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని విజయ తీరాలకు తీసుకపోయినట్టుగానే, దేశాన్ని ముందుకు తీసుకపోవాలె. తెలంగాణలో ప్రతి వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేసి సాధించినట్లు ప్రకటించారు.పల్లెలు పట్టణాలను అభివృద్ధి పరుచుకున్నం. కేంద్రం ప్రకటించిన అవార్డులే అందుకు సాక్ష్యం. ఒక అద్భుతమైన తాత్విక పునాదితో ముందుకు సాగుతాం. దేశవ్యాప్తంగా సాగే క్రమంలో అందరి సహకారం అవసరం. ఎట్లయితే పట్టుదలతో తెలంగాణ ప్రజలను గెలిపించినమో.. అదే పద్దతిలో దేశ ప్రజలను కూడా లక్ష్య సాధనలో మనం గెలిపిస్తాం అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సపీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ కె. కేశవ వరావు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు. కర్నాటక మాజీ సిఎం కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# విహారయాత్రలో విషాదం

### స్కూల్ విద్యార్థుల బస్సుకు ఘోర ప్రమాదం
### బస్సులు ఢీకొన్న ఘటనలో 9మంది మృత్యువాత

**తిరువనంతపురం,అక్టోబర్6:** విహారయాత్రలో విషాదంచోటు చేసుకుంది. కేరళ పాలపక్కడ్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో 9 మంది మరణించారు. 36 మంది గాయపడ్డారు. వీరిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిసింది. పాలక్కడ్ జిల్లా వడక్కంచేరి వద్ద బుధవారం అర్ధరాత్రి ఓ పాఠశాల విద్యార్థులతో వెళ్తున్న టూరిస్ట్ బస్సు, కేరళ ఆర్‌టీసీ బస్సును ఢీకొట్టడం.. ఈ పెను విషాదానికి కారణమైంది. ఎర్నాకుళం జిల్లా మూలంతురుతిలోని ఓ పాఠశాలకు చెందిన 42 మంది విద్యార్థులు, ఐదుగురు ఉపాధ్యాయులు.. ఓ టూరిస్ట్ బస్సులో ఊటీకి విహార యాత్రకు వెళ్లారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత టూరిస్ట్ బస్సు వడక్కంచేరి వద్ద వేగంగా వెళ్లి.. కేఎస్?ఆర్?టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. వెంటనే విద్యార్థులు ఉన్న బస్సు అదుపు తప్పి, రోడ్డు పక్కనున్న కాల్వలోకి పడిపోయింది. ప్రమాద సమయంలో ఆర్‌టీసీ బస్సు 49 మంది ప్రయాణికులతో కొట్టరక్కర నుంచి కోయంబత్తూర్ వెళ్తోంది. ఆర్‌టీసీ బస్సులోని ప్రయాణికుల్లో ఒకరు మరణించారు. టూరిస్ట్ బస్సులోని ఓ టీచర్ మరణించగా.. మిగిలిన మృతులంతా విద్యార్థులని తెలిసింది. సమాచారం అందిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు తరలించారు.

## బిజెపిని ఓడించేందుకు
# మునుగోడు ఓ అవకాశం

(మొదటి పేజీ తరువాయి)
కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను వినియోగిస్తుందని ఆయన ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వామపక్ష పార్టీల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సీపీఎంకు చెందిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐకి చెందిన మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరి రావులతో పాటు సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, యాదాద్రి జిల్లా కార్యదర్శి జహంగీర్, సీపీఐ నల్లగొండ, యాదాద్రి జిల్లా కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు, టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి జగదీష్ రెడ్డి వామపక్షాలతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశ సమగ్రతకు భంగం కలిగే రీతిలో నిర్ణయాలు తీసుకుం టున్న బీజేపీని నిలువరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. శాంతియుత వాతావరణాన్నీ చెడగొడుతూ ప్రజల మధ్య విచ్చిన్నానికి బీజేపీ కుట్రలు పన్నుతోందని ఆయన దుయ్యబట్టారు. అంతటితో ఆగని మోదీ సర్కార్ తెలంగాణాతో సహా బీజేపీయేతర రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడు తుందని ఆయన మండిపడ్డారు. బీజేపీని నిలువరించాల్సిన అవసరం ప్రస్తుతం మునుగోడు ఉప ఎన్నికల రూపంలో వచ్చిందన్నారు. ఆ శక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. అందుకు తోడ్పాటునందించే ప్రగతిశీల శక్తులను కలుపుకొని పోవాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమన్నారు. అందుకు మునుగోడు ఉప ఎన్నికలనే వేదికగా ఎంచుకొని వామపక్షాలతో కలసి బీజేపీపై పోరాటానికి శ్రీకారం చుట్టమన్నారు. దేశంలో కాంగ్రెస్ బలహీన పడిందని బీజేపీని బలంగా వ్యతిరేకించే శక్తులను కలుపుకోవడంలో భాగంగ వామపక్షాలతో కలసి పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. అందుకు అవసరమైన సమన్వయం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పట్టణాల నుంచి మొదలుకొని మారుమూల కుగ్రామం వరకు ఈ సమన్వయం కొనసాగుతుందని మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో సీపీఐ, సీపీఎం నేతలతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునుగోడు ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. టీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు, సీపీఎం నల్లగొండ, యాదాద్రి జిల్లాల కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జహంగీర్, సీపీఐ నల్లగొండ, యాదాద్రి జిల్లాల కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక దేశ వ్యాప్తంగా చర్చకు తెర లేపిందని సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పేర్కొన్నారు. దీనికున్న ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీని ఓడించాల్సిన ఆవశ్యకత ప్రగతిశీల శక్తులపై పడిందన్నారు. నల్లగొండ జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డితో వామపక్షాల సమావేశం ముగిసిన అనంతరం చెరుపల్లి సీతారాములు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో బీజేపీని ఓడించగల శక్తి సామర్ధ్యాలు ఒక్క టీఆర్ఎస్‌కే ఉందన్నారు. ఈ నేపథ్యంలో మునుగోడులో జరగనున్న ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను బలపరచాలని సీపీఎం నిర్ణయించిందని ఆయన ప్రకటించారు. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరులో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేసీఆర్ ఎందుకు కొత్త పార్టీ పెడుతున్నారో..?

(మొదటి పేజీ తరువాయి)
సొంత విమానం కొన్నవాళ్లు ఇద్దరేనని, కేసీఆర్, కేఏ పాల్ మాత్రమే అని పేర్కొన్నారు. కేసీఆర్, కేఏ పాల్ పొత్తు పెట్టుకుంటారేమో అని అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు తెరాసకు ఓటు వేస్తే దానిని బీఆర్ఎస్‌గా మార్చిన కేసీఆర్‌కు.. ముఖ్యమంత్రిగా కొనసాగే హక్కు లేదని బండి సంజయ్ విమర్శించారు. తెరాసను దివాళా తీసిన కంపెనీగా ఆయన అభివర్ణించారు. ఇప్పటి వరకు రాష్ట్రాన్ని దోచుకుని.. బీఆర్ఎస్ పేరుతో ఇక దేశాన్ని దోచుకునేందుకు వెళ్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. తెలంగాణ ప్రజలు తెరాసకు ఓటు వేస్తే దానిని మార్చిన కేసీఆర్‌కు.. ముఖ్యమంత్రిగా కొనసాగే హక్కు లేదని బండి సంజయ్ ఆరోపించారు. ఓట్లేసిన ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా పేరు మార్చినట్లుగానే మళ్లీ ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. తెరాసను దివాళా తీసిన కంపెనీగా బండి సంజయ్ అభివర్ణించారు. ఇప్పటి వరకు రాష్ట్రాన్ని దోచుకుని.. ఇక దేశాన్ని దోచుకునేందుకు వెళ్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కుట్రపూరితంగానే జాతీయ పార్టీని కేసీఆర్ ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. మునుగోడులో ఏ పార్టీ తరుపున పోటీ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణకు ఎందరో టూరిస్టులుగా వస్తారని చెప్పి.. ఇప్పుడు బీఆర్ఎస్ పెట్టి కేసీఆర్ టూరిస్టుగా మారారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీలు ఏం చేస్తాయన్న వ్యక్తి ఇప్పుడు జాతీయ పార్టీ ఎందుకు పెట్టారని బండి సంజయ్ నిలదీశారు. అవకాశవాదులు, రాజకీయ నిరుద్యోగులే కేసీఆర్‌తో ఉన్నారని ఆక్షేపించారు. ఐదేళ్లపాటు కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క మహిళ లేరని విమర్శించారు. సంవత్సరాల పాటు మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. మహిళా వివక్ష గురించి కేసీఆర్ మాట్లాడటం విడ్డూరమని అన్నారు. రాష్ట్రపతిగా ఎస్టీ మహిళ పోటీ చేస్తుంటే ఓటమికి యత్నించారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 17.50 లక్షల ఎస్సీ కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం దళిత బంధు 8.4 లక్షల కుటుంబాలకు ఇచ్చినట్లు గొప్పలు చెప్పారని ఆరోపించారు. దళితబంధు ఎందరికి ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెరాసను ప్రారంభించిన వారిలో ఇప్పుడెందరు పార్టీలో ఉన్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏ ఉద్దేశంతో జాతీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నారో చెప్పాలని పేర్కొన్నారు. తెరాస బండారం బయటపడుతుందనే భయం కేసీఆర్‌కు పట్టుకుందని ఆరోపించారు. కుట్రలతోనే జాతీయ పార్టీ ఏర్పాటు చేయాలని యత్నిస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు.రాష్ట్రంలో కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలనేది కేసీఆర్ ఉద్దేశమని బండి సంజయ్ తెలిపారు. లిక్కర్ క్వీన్‌కు దిల్లీలో ఏదో విధంగా చేయూత ఇవ్వాలని కేసీఆర్ చూస్తున్నారని ఆక్షేపించారు. తెలంగాణకు ఏం చేస్తారో.. తెలంగాణకు ఎంత ఆదాయం ఇస్తారో కేసీఆర్ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఏ ఉద్దేశంతో జాతీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నారో చెప్పాలని బండి అన్నారు.

## ఫ్రెంచ్ రచయితకు
# సాహిత్యంలో నోబెల్

(మొదటి పేజీ తరువాయి)
చేసిన కృషికి ఈ పురస్కారం అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. ఇప్పటికే వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ విజేతల పేర్లను ప్రకటించారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త స్వాంటే పాబోను వైద్య నోబెల్‌కు ఎంపిక చేశారు. మానవ పరిణామ క్రమంపై ఆయన చేసిన పరిశోధనలకు ఈ అవార్డు దక్కించ ుకున్నారు. 'పవర్ ఆఫ్ క్వాంటమ్ మెకానిక్స్'లో చేసిన పరిశోధనలకు గానూ ముగ్గురు శాస్త్రవేత్తలకు భౌతికశాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ అవార్డు వరించింది. రసాయనశాస్త్రంలో నోబెల్ అవార్డును ముగ్గురు శాస్త్రవేత్తలు దక్కించుకున్నారు. శాంతి బహుమతి విజేతను శుక్రవారం, అక్టోబర్ 10వ తేదీన ఆర్థిక రంగంలో నోబెల్ గ్రహీత పేరును వెల్లడిస్తారు.నోబెల్ బహుమతి గ్రహీతలకు 10లక్షల స్వీడిష్ క్రోనర్ (సుమారు 9లక్షల డాలర్లు) నగదు అందుతుంది. వీటిని ఈ ఏడాది డిసెంబర్ 10న అవార్డు గ్రహీతలకు అందజేస్తారు. స్వీడిష్ ఆవిష్కరణ కర్త, ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నారు. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డును అందజేస్తున్నారు.

## తెలంగాణ అస్థిత్వాన్ని
# దెబ్బతీసిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)
ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ పేరుతో కేసీఆర్ ఆర్థికంగా బలోపేతమయ్యారని గుర్తు చేశారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లుగా కేసీఆర్ వైఖరి ఉందని దుయ్యబట్టారు. ప్రజలను మభ్యపెట్టడానికే బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని తప్పుబట్టారు. తెలంగాణ అస్తిత్వాన్ని కేసీఆర్ చంపేశారని, తెలంగాణ అనే పదం వినిపించకుండా ఆయన కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ తగాదాల పరిష్కారం, రాజకీయ దురాశ కోసమే బీఆర్ఎస్‌ను స్థాపించారని విమర్శించారు. తెలంగాణ అనే పదం ఇక్కడి ప్రజల జీవన విధానంలో భాగమని, తెలంగాణ పదాన్ని చంపేయాలనుకుంటు న్నారని ధ్వజమెత్తారు.

తెలంగాణ హంతకుడిని వదిలే ప్రసక్తే లేదని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఒక తెలంగాణ బిడ్డగా కేసీఆర్ దుర్మార్గపు ఆలోచనను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. ఆయనలోని వికృత ఆలోచనలకు ఇది పరాకాష్ట అని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో పోటీ చేయడానికి కూడా కేసీఆర్‌కు అర్హత లేదని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఈ విషయం ఆలోచించాలని హితవుపలికారు. కేసీఆర్ 2001 నుంచి 2022 వరకు తెలంగాణ పేరుతో.. ఆర్థికంగా బలోపేతమయ్యారని విమర్శించారు. తెలంగాణలో 12 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ, ఏపీ విభజన సమస్యలను తామే పరిష్కరించుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మనుషుల మధ్య ప్రేమకోసమే
# అలయ్‌బలయ్

(మొదటి పేజీ తరువాయి)
చేపట్టారు. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాల ప్రముఖులను కార్యక్రమానికి ఆహ్వానించారు. సీనియర్ నేత, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ 2005 నుంచి ఏటా దసరా సందర్భంగా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గతేడాది నుంచి ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కులమతాలు, వర్గాలకు అతీతంగా నిర్వహిస్తున్న గొప్ప సమ్మేళనం 'అలయ్ బలయ్' అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమం విశ్వవ్యాప్తం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన అలయ్.. బలయ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రేమ, సోదరాభావం అనే గొప్ప సందేశాన్ని ఇస్తున్న ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమ సందేశాన్ని జనంలోకి తీసుకెళ్లాలని చిరు పిలుపునిచ్చారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులతో పాటు హీరో చిరంజీవి హాజరయ్యారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త గరికపాటి నరసింహారావు ప్రవచనాలు మొదలుపెట్టే సమయంలో చిరంజీవి ఫోటోలు దిగేందుకు వెళ్లారు. అందరూ చిరంజీవినే గమనిస్తుండడంతో గరికపాటి స్పందించారు. ' చిరంజీవి గారూ.. మీ ఫోటో సెషన్ ఆపేయండి.. లేదంటే నాకు సెలవి య్యండి' అని వ్యాఖ్యానించారు. దీంతో అందరి దృష్టి గరికపాటిపై పడింది. అంతకుముందు.. గరికపాటికి చిరంజీవి, దత్తాత్రేయ కలిసి సన్మానం చేశారు. బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఏటా దసరా సందర్భంగా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఈసారి ఆ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తీసుకున్నారు. స్వయంగా చిరంజీవి ఇంటికి వెళ్లి అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆహ్వానించారు. బండారు విజయలక్ష్మి ఆహ్వానాన్ని మన్నించిన చిరంజీవి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కళాకారుల డప్పు చప్పుళ్లు, నృత్యాలకు స్పందించిన చిరంజీవి డోలు కొట్టారు. చిరంజీవి ఉత్సాహం కార్యక్రమాన్ని మరింత హుషారెత్తించింది. దసరా సందర్భంగా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమం ఇతివృత్తంతో మెగాస్టార్ చిరంజీవి సినిమా తీయాలని కేరళ గవర్నర్ ఆరిఫ్ అహ్మద్ ఖాన్ కోరారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ మంచి



సంస్కృతి సంప్ర దాయాలు కలిగిన రాష్ట్రం అని అన్నారు. దత్తన్న ప్రారంభించిన అలయ్ బలయ్ కార్యక్రమం అద్భుతం అని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు నుండి మనం ప్రేరణ పొందాలని సూచించారు. మన వాళ్లనే కాదు అందరిని ప్రేమించాలనే తత్వం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని వివరించారు. మనుసులంతా ఒక్కటే అని సిద్ధాంతాన్ని అందరూ పాటించాలని కేరళ గవర్నర్ ఆరిఫ్ అహ్మద్ ఖాన్ కోరారు. కార్యక్రమానికి హాజరైన మెగాస్టార్ చిరంజీవి కొంచెంసేపు డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచారు. అయితే అలయ్ బలయ్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు మెగాస్టార్ చిరంజీవి. కళాకారులతో కలిసి డప్పు వాయించారు. పోతురాజులతో కలిసి డ్యాన్స్ చేశారు. ఆయనకు సాదర స్వాగతం పలికారు బండారు దత్తాత్రేయ. మరోవైపు అలయ్ బలయ్‌లో మాజీ ఎంపీ వీహెచ్ సందడి చేశారు. అలయ్-బలయ్‌కి హాజరైన కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ డప్పు వాయిస్తూ కాసేపు సందడి చేశారు. పోతరాజులతో కలిసి స్టెప్పులేశారు. కళాకారులతో కలిసి ఉత్సాహంగా డబ్బులు వాయించారు. పోతురాజులతో కలిసి డాన్స్ చేశారు. ఈసారి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ చేపట్టగా తెలంగాణ వంటకాలు ఘుమఘుమలాడాయి.
దసరా సందర్భంగా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు బండారు దత్తాత్రేయ. దీనికి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతల్ని ఆహ్వానించారు. తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పేలా పలు రకాల కళాకారులు అలయ్ బలయ్‌లో ప్రదర్శనలు ఇచ్చారు.

# దేశంలో గెలవాల్సింది పార్టీలు కాదు..ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)
చేపడతామని ప్రకటించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పార్టీ సర్వ సభ్యసమావేశంలో టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మారుస్తూ జాతీయ పార్టీగా మార్చే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. మన దేశంలో రాజకీయాలు ఒక పార్టీ గెలుపు.. మరో పార్టీ ఓటమి అన్నట్టుగానే సాగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గెలువాల్సింది ప్రజలు కానీ.. పార్టీలు కాదని తెలిపారు. ప్రజలు గెలిచే పంథాను రాజకీయ పార్టీలు అనుసరించాలన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తన అభిమతమని, అందుకే తాము అసాధ్యాలను సుసాధ్యం చేయగలిగామని చెప్పారు. తెలంగాణలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చి అద్భుతం చేశామన్నారు. అనేక రాష్ట్రాలకు భగీరథ ఆదర్శంగా మారిందని చెప్పారు. వ్యవసాయరంగంలో కూడా తెలంగాణ కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని, సాగుయోగ్యమైన ప్రతి ఇంచు భూమికి నీటి వసతి కల్పించాలని సంకల్పించి అందుకు అనుగుణంగా ప్రాజెక్టులు నిర్మించుకొన్నామని పేర్కొన్నారు. కోటి ఎకరాల మాగాణంగా తెలంగాణను తీర్చిదిద్దుకొ న్నామని వివరించారు. దేశంలో నీటి వసతి లేక దాదాపు 44 కోట్ల ఎకరాల భూమి సాగుయోగ్యం కాకుండా పోయిందని వెల్లడించారు. రైతులు తమ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు 13 నెలలపాటు రోడ్లపై ధర్నాలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ప్రపంచానికి అన్నం పెట్టేంత వనరులు, కష్టపడే మనుషులున్న దేశం మనదని చెప్పారు. కనీసం ప్రతి ఏటా సముద్రంలోకి వృథాగా పోతున్న 70 వేల టీఎంసీల నీటిని మళ్లించలేకపోతున్నారని పేర్కొన్నారు. దేశంలో అపారమైన సహజవనరులు, మానవ వనరులు ఉన్నా వాడుకోలేకపోతున్నామని తెలిపారు. తెలంగాణలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని సరఫరా చేయగలిగినప్పుడు దేశమంతా ఇవ్వలేమా? అని ప్రశ్నించారు. మనకు చిత్తశుద్ధి ఉంటే శుద్ధి చేసిన మంచినీళ్లు దేశమంతా ఇవ్వవచ్చన్నారు. దేశ ప్రజలు వంచనకు గురవుతున్నారని కేసీఆర్ పేర్కొన్నారు. 'ఆదుకొనేవారు లేక, సరైన వనరులు లేక మహారాష్ట్రలోని ఒక్క యవత్మాళ్ జిల్లాలోనే ఏటా 50 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా మనం ఇలాగే ఉందామా? మన రైతుల తలరాతలు మారొద్దా?' అని ప్రశ్నించారు. 'మనం ఇప్పుడు రకరకాల బ్రాండ్లతో ప్యాకేజ్డ్ ఫుడ్‌ను చూస్తున్నాం. పిజ్జాలు, బర్గర్లు అంటూ తింటున్నామంటే మనకు అవమానకరం. అమెరికానో.. మరో దేశ కంపెనీలు ఇక్కడ ప్యాకేజ్డ్ ఫుడ్ అమ్ముతున్నాయి. మన దగ్గర వనరులు లేవా? మానవ సంపద లేదా? ఇంకా ఇతరులపై ఆధారపడటమంటే ఎంత అన్యాయం? ఈ పరిస్థితి మారాలి. మన దేశంలోని వనరులను మనం వాడుకుంటే ఉజ్వల భారతాన్ని తయారు చేసుకోవచ్చు' అని సీఎం చెప్పారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి అనేక రాష్ట్రాల వాళ్లు అధ్యయనం చేసి స్ఫూర్తి పొందుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు.



## సిద్ధేశ్వరునికి నిమ్మకాయ
# దీపాలతో దీపాలంకరణ

**హన్మకొండ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** హన్మకొండ సిద్దేశ్వర ఆలయంలో గురువారం ఆశ్వీజ మాసం ఏకాదశి తిథి సందర్భంగా సిద్ధశ్వరునికి నిమ్మకాయ దీపాలతో దీపాలంకరణ చేసి పూజాదికాలు నిర్వహించారు. నవరాత్రోత్సవాల్లో మహాశక్తి పార్వతి దేవి స్వరూపాలైన భవాని, కాళికా, దుర్గాదేవి రూపాల్లో భక్తుల కోసం దర్శనమిచ్చిన అమ్మ వారిని మహాదేవుని కోసం తిరిగి ప్రసన్నం చేయడానికి నిమ్మకాయ దీపాలను వెలిగిస్తారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు.

## హన్మకొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీకి షాక్ ?!

**హన్మకొండ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** హన్మకొండ జిల్లాలో టీఆర్ఎస్ కు మరో షాక్ తగలనుంది. పరకాల మాజీ ఎమ్మెల్యే టీఆర్ఎస్ నేత మొలుగురి భిక్షపతి ఈ నెల 9న బీజేపీలో చేరుతున్నట్టు సమాచారం. ఆయనే ప్రెస్ మీట్లో ప్రకటన చేస్తారనే



ప్రచారం జరుగుతోంది. టీఆర్ఎస్‌లో భావ వ్యక్తీకరణకు స్వేచ్ఛ లేకుండా పోయిందనే ఆయన ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు పలువురు చర్చించుకుంటున్నారు.

## కిరణ్ శర్మ పూజారికి సన్మానం

**తిమ్మాపూర్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ ఆలయంలో దుర్గ మాతా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా



తొమ్మిది రోజులు పూజా కార్యక్రమాలు కిరణ్ శర్మ నిర్వహించగా భవానీ దీక్ష పరులకు ఉచితంగా వంటలు చేసిన అరుణ రంజిత్ మరియు ఆలయ కీపర్ అరుణ లను ఈరోజు భవాని స్వాములు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ నూనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయం
# నిర్మాణానికి ఆర్థిక చేయూత

### మాచర్ల కుమార్ కుమార్ ఔదార్యం

**భీమదేవపల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూరు యాదవ సంఘం సభ్యులు మల్లికార్జునస్వామి గుడి నిర్మాణం కోసం బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. గుడి నిర్మాణానికి



కావలసిన గ్రానైట్ మొత్తం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాచర్ల కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆలయం నిర్మాణంలో భాగ్యసౌమ్యం చేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఆలయం నిర్మాణం తొందరగా పూర్తి చేసి స్వామి వారి ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో, జక్కుల నాగరాజు, దొంగల కొమురయ్య, దొంగల వేణు, రాధారపు ఉదయ్, కూకట్ల రాజయ్య, ఆదరి రవీందర్, జక్కుల రాజు, కొత్తపల్లి సమ్మయ్య, దొండ శ్రీనివాస్, దొండ మల్లయ్య, జక్కుల రాజయ్య, దొండ పోచయ్య, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శమీ పూజ నిర్వహించి జమ్మి చెట్టుకు హారతులు పట్టిన జనగామ పట్టణ శ్రీనగర్ కాలనీవాసులు

# ధర్మపురిలో ఘనంగా విజయ దశమి వేడుకలు

(రామకిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** సనాతన సాంప్రదాయాల వారసత్వ క్షేత్రమైన ధర్మపురి పట్టణంలో దసరా ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు వైభవోపేతంగా



జరిగాయి. విజయ దశమి పర్వ దిన సందర్భంగా దేవ స్థానం లోని ప్రధానాల యాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, శ్రీరామ లింగేశ్వర, శ్రీనర్మదేశ్వర దేవాలయాలలో శరన్నవరాత్రి ఉత్సవ ముగింపు సందర్భంగా బుధ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఎసి ఈఓ శ్రీనివాస్ మార్గ దర్శకత్వంలో, ఐ. రామయ్య నేతృత్వంలోని దేవస్థాన పునరుద్ధరణ కమిటీ ఆధ్వర్యంలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ఆలయాల అర్చకులు విధివిధాన వేదోక్త పూజలు గావించారు.

శ్రీరామ లింగేశ్వర, నర్మదేశ్వర దేవాల యాలలో దుర్గాదేవికి షోడశో పచార పూజలొన రించారు. సాయంత్రం అయిదు గంటలకు శ్రీయోగానంద, ఉగ్రనారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల ఉత్సవ మూర్తులకు దేవస్థాన ప్రాంగణంలో నిలిపి పూజలు నిర్వహించారు. అనంతరం ముగ్గురు స్వాముల ఉత్సవ మూర్తులను భక్త జనం తోడు రాగా దేవస్థానం నుండి ఇసుకస్థంభం, మున్సిపల్ కూడలి, శ్వేతవరాహ తీర్థం, కమలాపూర్ చౌరస్తా ద్వారా జాతీయ రహదారి దాటి, వేదమంత్రాలో, మంగళవాద్యాలతో, సీమోల్లంఘనం గావించి, క్షేత్రానికి రెండు కిలోమీటర్ల దూరాన గల శమీవృక్ష పూజా ప్రదేశానికి అశేష భక్తులు అనుసరించి రాగా, ఊరేగింపు నిర్వహించారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, ఈఓ శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ బాధ్యులు, ధర్మపురి జెడ్పీటీసీ అరుణ, రాజేందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అయ్యోరి రాజేశ్, ధర్మపురి సి.ఐ. కోటేశ్వర్, ఎస్ ఐ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, భూదాత గంగారాం కుటుంబ సభ్యులు, అధికార, ప్రజా ప్రతినిధుల వర్గాలు, భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని వేద పండితులు రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రధాన అర్చకులు నెరెళ్ళ శ్రీనివాసా చార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, నరసింహ మూర్తి, రమణాచార్య, అరుణ్, కిరణ్, ప్రవీణ్, వంశీ, విజయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సబ్బంది, సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. క్షేత్ర సనాతన సాంప్రదాయాల ప్రకారం సిఐ కోటేశ్వర్, ఎస్ కిరణ్ లు విజయ సూచకంగా జయజయ ధ్వానాల మధ్య గాలిలోనికి కాల్పులు జరిపారు. నూతన వస్త్రాలంకృతులై, అంబరాన్ని అంటిన సంబరాలతో శమీ పత్రాలను సమర్పించుకుని కులమతాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలుపుకుని, పెద్దలనుండి అశీస్సులందు కున్నారు.

## ఎన్టీఆర్‌లాగే కేసీఆర్ రాజకీయాల్లో
# కనుమరుగవడం ఖాయం...

రైతుల విషయంలో కేసీఆర్ వైఖరిపై
"కుమారస్వామి"కి లేఖ రాస్తా
రైతుల పక్షపాతి కాంగ్రెస్
పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం దోపిడీకి గురవుతుందని భావించి ఈ ప్రాంత హక్కులను కాపాడుకోవడానికి గాను స్వయం పాలనకోసం టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.
తెలంగాణలో ప్రైవేట్ యునివర్సిటీలను అనుమతించి ముఖ్యమంత్రి కేసిఆర్ హైదబాద్ ను ఫ్రీ జోన్ గా మార్చాడని దాంతో తెలంగానేతరులే 75 శాతం ఉద్యోగాలు పొందుతున్నారని చెబుతూ హైదరాబాద్ ఫ్రీ జోన్ ఆంధ్రోల్ల పె త్తనానికి అంటగట్టాడని జీవన్ రెడ్డి ఆరోపించారు. కేజీ టూ పిజి ఆంగ్లంలో నిర్బంధ ఉచిత విద్య ఏమయిందని ప్రశ్నించారు.
కేంద్రంతో టిఆర్ఎస్ దోస్తి చేస్తూనే రాష్ట్రానికి నిధులు



కేసీఆర్ ఎనిమిదేళ్లలో అన్ని రంగాల్లో విఫలమై బిఆర్ఎస్ పేరుతో జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం నాడు ఎన్ టీ ఆర్ లాగే నేడు కేసీఆర్ రాజకీయాల్లో కనుమరుగవడం ఖాయమని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల ఇందిరా భవన్ లో గురువారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండగా టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసి ఆ హక్కులను కాపాడడంలో వైఫల్యం చెందిన కేసీఆర్ కు తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కులేదన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం ఆనాడు నందమూరి తారక రామారావు టిడిపిని స్థాపించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి ప్రజల ఆధరణ కోల్పోయి 1994 లో ఎన్టీఆర్ జాతీయ పార్టీ ఏర్పాటుకు ప్రయత్నించి రాజకీయాల్లో ఏమయ్యాడో అదే తరహాలో ఎనిమీదేల్లా పాలనలో కేసీఆర్ ఈ ప్రాంత ప్రజల హక్కులను కాపాడడంలో విఫలమై బిఆర్ఎస్ పార్టీ పేరుతో జాతీయ పార్టీ పెట్టి ఎన్టీఆర్‌లాగే కేసీఆర్‌కు జరుగుతుందని జోస్యం చెప్పారు.

విజయదశమి రోజున టిఆర్ఎస్ పార్టీని రద్దు చేసి బిఆర్ఎస్ పేరుతో కొత్త జాతీయ పార్టీ పెట్టడంతో తెలంగాణ ప్రజలకు పట్టిన శని విరుగడయిందని జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో నా పని అయిపోయిందని కేసీఆర్ దేశ%శీ%మీద పడ్డారని, టిఆర్ఎస్ రద్దుతో తెలంగాణ గురించి ఉచ్చరించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తు అంతా తెలంగాణకు మంచే జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్ మోహన్ రెడ్డి మైత్రి కోసం రాయలసీమ ప్రాజెక్ట్ నీటి దోపిడీకి కేసీఆర్ అనుమతించారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు నెపంతో తెలంగాణకు చెందిన 7 మండలాలను ఏకపక్షంగా ఎపిలో విలీనం చేసి అక్కడి ప్రాంతవాసులను ఇబ్బందులకు గురి చేశాడని, సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టును ఆంధ్రాలో కలిపేశాడని, నీటిపంపకాల్లో మన వాటాను తీసుకోలేని అసమర్థుడు కేసీఆర్ అని విమర్శించారు. తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్ట్ చేపడితే కేవలం 18 వందల ఎకరాల భూమి ముంపుకు గురవుతుందని ఇక్కడి నిర్వాసితులకు పరిహారం ఇచ్చి ప్రాజెక్ట్ నిర్మిస్తే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవసరమే లేకుండేదని దీంతో లక్ష కోట్లు మిగిలేవని అన్నారు. హైదరాబాద్ ఫ్రీ జోన్ కాదు తెలంగాణలో అంతర్భాగమని దీక్ష చేశానని చెప్పుకున్న కేసీఆర్ అధికారంలోకి వచ్చి 8 ఏళ్ళు గడుస్తున్నా ఫ్రీజోన్ గానే అమలవుతుందని దీంతో తెలంగాణ వాసులకు ఉద్యోగాలు 25 శాతం మాత్రమే లభిస్తున్నాయని జీవన్ తీసుకురావడంలో కేసీఆర్ నిర్లక్ష్యం వహించాడని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు బంధుతో ఎకరానికి 5 వేలు ఇస్తూ ఎన్నో ఆంక్షలు పెట్టి విత్తన, వడ్డీ రాయితీ, రుణ మాఫీ వంటి రైతులకు అందాల్సిన పథకాలన్నీ రద్దు చేశాడని విమర్శించారు. పంటలకు మద్దతు ధర కల్పించడంలో విఫలమయ్యాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో దేశవ్యాప్తంగా రైతులకు 70 వేల కోట్లు రుణమాఫీ చేసిందని, రైతుల పక్షపాతి కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశంలో విత్తన రాయితీ లేని రాష్ట్రం తెలంగాణ అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. పెట్రోల్, డీజిల్, సిలిండర్ ధరలు పెంచి ప్రజలపై కేంద్రం పెనుభారం మోపారని కేసీఆర్ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో రైతుల విషయంలో కేసీఆర్ అవలంభిస్తున్న వైఖరిని కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామికి తెలియదా అని ప్రశ్నించారు. ఈ విషయమై కుమార స్వామికి లేఖ రాస్థానని జీవన్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ గొప్పతనాన్ని కనబడకుండా చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తుం దని చెబుతూ దేశం గుజరాత్ మాడల్ కావాలని మోడీ చెబుతున్నా డని, గుజరాత్ మాడల్ కాదు గత యూపిఏ మాడల్ రావాలని సూచించారు.
సమా వేశంలో పిసిసి సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కళ్లెపెల్లి దుర్గయ్య, దేవేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, నాయకులు అల్లాల రమేష్ రావు, లైశెట్టి విజయ్, చాంద్ పాషా, మహిపాల్, ఇబ్రహీం, బాస మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## రావణాసురుని వదకు తరలివచ్చిన గ్రామ ప్రజలు

**ఎల్కతుర్తి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి గ్రామంలో భక్త జన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం బస్టాండ్ కూడలి వద్ద రావణాసురుని వద కార్యక్రమం మొదలు పెట్టారు. ఈ కార్యక్రమానికి తండోపతండాలుగా జనాలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి ఎస్ఐ పరమేశ్ ఎంపిటిసి పోరం అధ్యక్షుడు కదారి రాజు భక్త జన సమితి అధ్యక్షుడు బొజ్జ శ్రీధర్ గోలి రాజేశ్వరరావు వంగర ఎస్ఐ మౌనిక ముల్కనూర్ ఎస్ఐ పోలీసు సిబ్బంది మొత్తం ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమంలో లేకుండా చూశారు.

## జనగామ పాత బీట్ బజారులో రావణ వధ

**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జనగామ పట్టణం పాత బీట్ బజారులో గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త పాల్గొని రావణ వధ రావణాసుడికి నిప్పంటించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పోకల వేణు, ఐత శ్రీకాంత్, గోపాల్ లోయ, నందు బజాజ్, సోమ హనుమంతరావు, బుస పాండు, బచ్చు అశోక్, హరి ప్రసాద్ లోయ, సి.హెచ్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మేము సైతం ఫౌండేషన్
# ఆధ్వర్యంలో అన్నదానం


**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** రఘునాథపల్లి గ్రామ సర్పంచ్ జనగామ జిల్లా సర్పంచ్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్ జన్మదినం సందర్భంగా మేము సైతం ఫౌండేషన్ అధ్వర్యంలో జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పోకల శివకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్, మండల



సీనియర్ నాయకులు నమల బుచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, మహిళ సీనియర్ నాయకురాలు మడ్లపల్లి సునీత, మండల యూత్ అధ్యక్షులు హరీష్ గౌడ్, నియోజకర్గ సోషల్ మీడియా ఇంచర్జ్ తిప్పారపు రమ్య, రయపురెడ్డి, కుర్ర సురేందర్, ముసిపట్ల అశోక్, నరేందర్, గంగరపు మురళి, కంజర్ల కుమార్, ముసిపట్ల అజయ్, కొన్నే పరమేశ్, తుడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



గురువారం జెడ్పీ చైర్ పర్సన్ స్వగ్రామం గోపాలరావు పేట్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



# తెలంగాణ మోడల్ అంటే నమ్మేస్తారా?

తెలంగాణ మోడల్ పేరుతో అభివృద్ధి మంత్రం పఠిస్తూ వచ్చిన సిఎం కెసిఆర్ ..తన రాజకీయ పార్టీ బిఆర్ఎస్‌తో దేశంలో విప్లవం సాధిస్తానని ప్రకటించారు. గత కొంతకాలంగా మోడీని విమర్శిస్తూ వచ్చిన కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో మోడీని ఢీకొనడం ద్వారా దేశగతిని మారుస్తానంటూ చేసిన ప్రకటన చూస్తే నేలవిడిచి సాముచేసినట్లుగా ఉంది. తెలంగాణ మోడల్ అంటున్న కెసిఆర్ ఏమాత్రం ఇక్కడ అభివృద్ధి చేసింద్రో పుంఖానుపుంఖాలుగా వస్తున్న  సమస్యలను చూస్తే తెలుస్తుంది. భూసేకరనలో నిర్వాసితులు లాఠీ దెబ్బలు తిని జైళ్లలో పడ్డారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు రోడ్డెక్కారు. బదిలీల కోసం భార్యా భర్తలుగా ఉన్న టీచర్లు రోడ్డెక్కాకు. విఆర్ఎలు అసెంబ్లీ ముట్టడించారు. అనేక ప్రాంతాలకు నేటికీ ఆయకట్టు లకు నీరు అందడం లేదు. రాష్ట్ర ఖజానా దివాళా తీసింది. జీతాలు సక్రమంగా ఇచ్చే పరిస్థితి లేదు. రైతుబంధు పేరుతో భూకామందులకు పందేరం చేస్తున్నారు. డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. ఆర్థిక దివాళా దిశగా తెలంగాణ నడుస్తోంది. రూపయి బియ్యం పక్కదారిపడుతున్నాయి. మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారు. గంజాయి పారుతోంది. మత్తుమందు రాజ్యమేలుతోంది. ఇవన్నీ సమస్యలుగా గుర్తించడం లేదేమో అని అనిపిస్తోంది. ఇవన్నీ ఆయన దృష్టిలో సమస్యలు కావన్న భావన లోనే ఉన్నారా అని అనుకోవాలి. ఆస్పత్రులపై ఆర్భాటపు ప్రకటనుల తప్ప మరోటి కాదు. ప్రగతి భవన్‌ను ఎందరు ఎన్నిసార్లు ముట్టడించారో..వాటి గురించి ఒక్కనాడైనా ప్రకటించారా చెప్పాలి. పార్టీ ఏర్పాటుకు ముందు..తరవాత.. ఇప్పుడు ఎంతగా ఆర్థికంగా ఎలా బలపడ్డారో కూడా ప్రజలకుచెప్పే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి. తెలంగాణ ఉద్యమకారులను ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలి. అనేకమందిని తన రాజకీయ ఎదుగుదలకు ఉపయోగించుకుని వారిని కరివేపాకులా విదిల్చేసిన నైజం కెసిఆర్‌ది. ఆలె నరేంద్ర, కోదండరామ్, విజయశాంతి సహా వందలాదిమంది నాయకులు, పోరాట యోధులు ఇప్పుడు ఎక్కడున్నారో కెసిఆర్ చెప్పగలరా అన్నది ఆలోచించాలి. కుటుంబ రాజకీయపెత్తనం లేదని చెప్పగలరాకూడా కెసిఆర్ చెప్పలేరు. అలాగే విభజన సమస్యలపై ఎపి ప్రజలకు ఏం చెప్పబోతున్నారో ముందే ప్రకటించాలి. అక్కడి ప్రజల్లో ఉన్న అనుమానాలు తీర్చకుండా వారి నమ్మకాన్ని పొందడం కూడా కష్టమే. ఎపిలో ముందు ప్రజల మద్దతు సంపాదించాలి. అంతాగాని ఖాళీగా ఉన్న నేతలు జై అంటూ వస్తే అది పార్టీ బలోపేతం కిందకు రాదని గుర్తించాలి. తెలంగాణ మోడల్ అంటే అంతా అభివృద్ధి జరిగిందని ప్రకటిస్తే ప్రజలు నవ్వుకుంటారు. గుజరాత్ మోడల్ తో మోడీ మోసం చేస్తే ,ఇప్పుడు కెసిఆర్ మోసానికి దిగారన్న విమర్శలు రాకుండా చూసుకోవాలి. జాతీయ రాజకీయాల్లో ప్రవేశించే ముందు ఇక్కడి ప్రజలు



ఎదుర్కొంటున్న సమస్యలను ముందుగా పరిష్కరించాలి. ప్రకటనలు వేరు.. పరిష్కారాలు వేరు అన్నది గుర్తించాలి. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మారుస్తూ జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించడం ద్వారా ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఎందుకంటే రాకీయ పార్టీ పెట్టి ఓట్లు, సీట్లు సంపాదించుకునే హక్కు ఎవరికైనా ఉంటుంది. అయితే కేంద్రాన్ని తిట్టిపోసే ముందు ఇక్కడి విమర్శలకు కెసిఆర్ ఖచ్చితంగా సమాధానం చెప్పాల్సిందే. అప్పుడే రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించడం సాధ్యమని కూడా గుర్తించాలి.  దసరా శుభ ఘడియల్లో కొత్త జాతీయ పార్టీగా బిఆర్ఎస్ ఆవిర్భవించిన సందర్భంగా చేసిన హామీలుకావచ్చు..ప్రకటనలు కావచ్చు వినడానికి సొంపుగా ఉంటాయి. దేశ ప్రజల అభ్యున్నతిని కాంక్షిస్తూ కేసీఆర్ నూతన జాతీయ పార్టీని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరునే భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ ఆయన అధికారిక ప్రకటన చేశారు. ఇంతవరకు ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. ఇకపోతే కెసిఆర్ దేశంలో అంతా అయోమయంగా ఉందని, అభివృద్ధి లేదని అంటూ...దేశ రాజకీయాల్లోకి ఎందుకు వెళ్తున్నామో వివరించారు. దేశ ఆర్థిక పరిస్థితులు, జీడీపీ, గడిచిన 8 సంవత్సరాల్లో వృద్ధి రేటు ఎలా దెబ్బతిన్నదో వివరించారు. దేశంలో ఎన్నో వనరులు ఉన్నా.. ఇంకా అభివృద్ధి జరుగని నేపథ్యాన్ని వివరించారు. ఉజ్వల భారతం తయారు కావాల్సిన అవసరమున్నది. మన దేశంలోని వనరులు, మన దేశంలోనే వాడితే అమెరికా కంటే గొప్పగా అభివృద్ధి చెందుతామని పేర్కొన్నారు. మనకు ఇంకా మంచి సమయం ఉన్నది. మనం దేశవ్యాప్తంగా విస్తరిస్తామని మొట్టమొదటి కార్యక్షేత్రంగా మహారాష్ట్రను ఎంచుకుంటున్నట్లు కూడా ప్రకటించారు. జాతీయ పార్టీకి అనుబంధ రైతు సంఘటనను మొదట మహారాష్ట్ర నుంచే ప్రారంభిస్తామని కేసీఆర్ తెలిపారు.తెలంగాణ వల్ల దేశానికి మంచి జరిగితే అది దేశ చరిత్రలో స్థిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. దళిత ఉద్యమం, రైతు ఉద్యమం, గిరిజన ఉద్యమం ద్వారా వీటిని ప్రధాన ఎజెండాగా తీసుకోని ముందుకు సాగుతామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అనేక సామాజిక రాజకీయ రుగ్మతలను తొలగిస్తామని, ఇప్పటికే తెలంగాణ ఆచరించి దేశానికి చూపించిందని ప్రకటించారు. నిజానికి తెలంగాణలో అంతగా మార్పు ఏం వచ్చిందో ప్రజలకు కూడా అర్థం కాని ప్రశ్నగా ఉంది. అన్ని పథకాలు ప్రకటించడం, అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడం కెసిఆర్‌కు మాత్రమే చెల్లింది. తెలంగాణలో ప్రతి వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేసి విజయం సాధించినట్లు చేసిన  ప్రకటనన డొల్ల. ఇకపోతే దేశంలో చాలా పార్టీలకు రాజకీయం ఒక క్రీడలా మారిపోయిం దని, తనకు రాజకీయం ఒక టాస్క్ వంటిదని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని, తెలంగాణ మోడల్ దేశంలో అమలు కావాలని కోరుకుంటున్నట్లు కేసీఆర్ చెప్పారు. బంగ్లాదేశ్‌కంటే వెనుకబడడమేంటని కూడా ఈ సందర్భంగా ప్రశ్నించారు. దేశ ప్రజల కోసమే బీఆర్ఎస్‌ను తీసుకువచ్చినట్లు వివరించారు. రైతు సంక్షేమమే ప్రధాన ఎజెండా అని స్పష్టం చేశారు. విదేశాల నుంచి ప్రాసెసింగ్ ఫుడ్‌ను దిగుమతి చేసుకోవడం దారుణమన్నారు. కర్నాటక, మహారాష్ట్ర మన మొదటి కార్యక్షేత్రాలని తెలిపారు. తొలుత అక్కడి రైతులకు మేలు జరిగేలా మొదట ప్రయత్నిస్తామని కూడా అన్నారు.  తెలంగాణ పథకాలు బాగున్నాయన్న ఆయన.. దేశమంతా ఇలాంటి పథకాలు అమలు కావాలన్నారు. నిజానికి తెలంగాణలో ఏం బాగుందో..ఏం బాగలేదో కెసిఆర్‌కు తెలియంది కాదు. ఎనిమిదే ళ్లుగా ఏం అభివృద్ధి సాధించారో ఇతరకుల చెబితే వినడానికి బాగానే ఉంటుంది. అందుకు ముందు కెసిఆర్ తెలంగాణ ప్రజలను మెప్పించగలిగితేనే విజయం సాధిస్తారని గుర్తించి సాగితే మంచిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

# ఒకరికి ఒకరు

అదో పెద్ద అడవి అడవిలో ఏనుగలు, సింహాలు, ఎలుగుబంట్లు అబ్బో ఒకటేమిటి ఎన్నోరకాలు హాయిగా బతికేస్తున్నాయి.

ఒకసారి మహాకాయ అనే ఏనుగ అలా ఠీవిగా నడచుకొంటూ వస్తోంది. అది చూసుకోకుండా ఓ బాగా ముళ్ళతో ఉన్న బమ్మజెముడు చెట్టు మీద అడుగేసింది, అంతే దానికున్న పెద్ద ముల్లు ఒకటి కసుక్కున ఎనుగ కాలిలో గుచ్చుకుంది,అది బాధతో పెద్దగా ఘీంకరించింది,ఎంతకాలు విదలించినా ముల్లు ఊడిరాలేదు! అంతకంతకూ దానికి బాధ ఎక్కువ అయిపోసాగింది, దాని కళ్ళలో నుండి నీరు కారసాగింది. దాని బాధ చూసి మరికొన్ని ఏనుగలు వచ్చాయి కానీ ముల్లు ఏవిధంగా తీయాలో వాటికి తెలియలేదు.ఏంచేద్దామా అని సహాయంకోసం బేల చూపులు చూడసాగాయి.

ఇదంతా చెట్టు మీదున్న కపీశ్వర్ అనే కోతి చూసింది.కపీశ్వర్ మంచి మనసుగల కోతి.వెంటనే కపీశ్వర్ చెట్టు పైనుండే ఈ విధంగా మహాకాయకు చెప్పింది.

"మహాకాయ అన్నా నీవేమీ భయపడకు నాకు చేతులు ఉన్నాయి కాబట్టి ఆ ముల్లును పీకుతాను నీ బాధ తగ్గుతుంది"

"త్వరగా వచ్చి ముల్లు పీకు కపీశ్వర్ తమ్ముడూ" అని మహాకాయ వేడుకుంది.

కపీశ్వర్ చెట్టుదిగి వచ్చి జాగ్రత్తగా ముల్లు పీకింది,అయినా బమ్మజెముడు ముల్లు వలన గాయం పెద్దగా ఏర్పడి రక్తం కారసాగింది.

"గాయం పెద్దగా ఉంది,దీనికి పసరు కట్టు వేయాలి,రకరకాల పసరు మందులు మన శ్వేత కుందేలుకు తెలుసు,ఎందుకంటే శ్వేత ఎప్పుడూ ఆకులు,దుంపలు తింటుంది కనుక ఏమొక్క ఎలా పని చేస్తుందో దానికి బాగా తెలుసు మొన్న చుక్కల జింకమ్మకు ఓ కొమ్మతగిలి దెబ్బతగిలితే శ్వేత ఆకు పసరు చేసి ఇస్తే నేనే కట్టు కట్టాను,దానికి పూర్తిగా నయం అయి చెంగు చెంగున దూకుతోంది"చెప్పింది కపీశ్వర్.



"సరే శ్వేత కుందేలును పిలువు పసరు కట్టు వేసుకుంటాను,త్వరగా నా గాయం నయమవుతుంది" అన్నది మహాకాయ.

"శ్వేత తమ్ముడూ" అని గట్టి కేక వేసింది కపీశ్వర్.

అల్లంత దూరంలో పొదలో ఉన్న శ్వేత కపీశ్వర్ పిలుపు విని పరుగెత్తుకొచ్చింది. మహాకాయకి అయిన గాయం గురించి కపీశ్వర్ వివరించింది.

"అయ్యో బమ్మజెముడు ముల్లులో విషం ఉంటుంది.భయపడకు మహాకాయన్నా పసరు ఆకులు తెస్తాను"అని చెంగున దూకి ఆకులతో ఉన్న కొమ్మ తీసుకొచ్చింది.

వెంటనే కపీశ్వర్ ఆ కొమ్మనుండి ఆకులు దునిమి నూరి పసరు తీసి ఆకులతో కట్టు కట్టింది.మహాకాయ కపీశ్వర్,శ్వేతలకు ధన్యవాదాలు తెలిపి వెళ్ళింది.

మరుసటి రోజు ఎండ ఎక్కువగా ఉండటం వలన చెట్టు కొమ్మలు ఒకదానికొకటి రాసుకుని పెద్ద మంటలు లేచాయి,పక్షులు,జంతువులు భయంతో ఆహాకారాలు చెయ్యసాగాయి! వాటి అరుపులను మహాకాయ వినింది.

"మహాకాయన్నా నీవే మంటలను ఆర్పగలవు" చెప్పింది కపీశ్వర్.

చేసిన మేలు మరవని మహాకాయ వెంటనే పరుగున తోటి ఏనుగల గుంపు వద్దకు వెళ్ళి మంటలార్పాలని చెప్పింది.ఏనుగలన్నీ తమ తొండాలలో అడవిలో చెరువు నుండి నీరు పిల్చుకుని వచ్చి వేగంగా మంటలమీద నీళ్ళు చల్లాయి.మంటలారి పోయాయి.

ఏనుగలు చేసిన సహాయానికి వాటికి కపీశ్వర్,శ్వేత ధన్యవాదాలు తెలిపాయి! పక్షులు ఆనందంగా పాటలు పాడాయి.

"అందరం ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటే హాయిగా అందరం బతుకుతాము"చెప్పింది మహాకాయ.

**-కంచనపల్లి వేంకట కృష్ణారావు**
**9348611445**

# గాంధీ కుటుంబం క్రిరాణ సరుకుల వ్యాపారం

మరలా ఓసారి ఇంతకుముందే మనం చెప్పుకున్న కొన్ని భారతీయ భాషల గాంధీ ఆత్మకథ లోంచి ఓ వాక్యం మీ మననం కోసం, మీ గమనం కోసం గుర్తు చేస్తున్నాను.జాగ్రత్తగా పరిశీలించండి.

1. గాంధీ కుటుంబ్ ప్రథమ్ తో గాంధియాణానో వేపార్ కర్నారుం హెూయ్ ఏమ్ జణాయ్ ఛే(గుజరాతీ)
గాంధీకుటుంబం ప్రథమంగ కిరాణసరుకులవ్యాపారం చేయుచు ఉండొచ్చు అని తెలుస్తున్నది

2గాంధీ కుటుంబ్ ప్రథమ్ తరీ కిరాణ్యా మాలాచ్యా వ్యాపార్ కర్నారే అసావే అసే సమజ్తే.(మరాఠీ)
గాంధీ కుటుంబం ప్రథమంగ కిరాణ సరుకుల వ్యాపారం చేయుచు ఉండేది అని సమజైతున్నది

3గాంధీ పరివార్ ప్రథమే గాంధీర్ బ్యబసా కరిత్-ఏఇరూపే జానా ఆఛే(బెంగాలీ)
గాంధీ పరివారం ప్రథమంగ కిరాణసరుకులవ్యాపారం చేసేది-ఈ రూపంలోనే తెలుస్తున్నది.

4గాంధీ బంశ్ పహిలే పుటులి బణిఆ బేపార్ కరుథిలే బోలి జణాయాఏ(ఒరియా)
గాంధీ వంశం మొదట కిరాణ బనియా వ్యాపారం చేసేది అని తెలుస్తున్నది.

5గాంధీ బంశ్ జాతత్ బనియా,ఆరు బోధకరో ఆదితే తేఓంలోక్ ఖుచురో మాలర్ ముది ఆఛిల్ (అస్సామీస్)
గాంధీ వంశం జాతిలో బనియా,మరియు బహుశా ఆదిలో వారు కిరాణసరుకులవ్యాపారులు ఉండిరి.

6పత్తా లగ్గిఆ హై కి గాంధీ పరివార్ దే వడ్డే-వడేరే పంసార్ దా కారోబార్ కర్దే సీ(పంజాబీ)
తెలియ వచ్చింది ఏమంటే గాంధీ పరివారం యొక్క పెద్దలు పచారీ యొక్క వ్యాపారం చేసేవారు

7గాంధీ వంశత్తినర్ వైశియ కులత్తై శేర్న్దవర్ కళ్. ఆదియిల్ మళిగై వియాపారికళాగ ఇరుందు ఇరుక్కిఱార్ కళ్ ఎన తెరికిఱదు.(తమిళం)




గాంధీ వంశస్థులు వైశ్య కూలానికి చేరినవారు. ఆదిలో మడిగె వ్యాపారులుగా ఉండి ఉన్నారు అని తెలుస్తున్నది

8గాంధీ  కుటుంబక్కార్  బణియ  జాతియిల్  పెట్టవర్  ఆణు.అవర్ ఆద్యకాలత్తు పలచరక్కు కచ్చవటక్కార్ ఆయి ఇరున్ను ఎన్ను కాణున్ను (మలయాళం)
గాంధీకుటుంబీకులు బనియా జాతికి చెందిన వారు వారు ఆదికాలంలో పలుసరుకుల వ్యాపారుల ఐ ఉన్నారు అని కానవస్తున్నది

9గాంధీ మనెతనదవరు బనియా జాతియవరు. అవరు మొదలిగె కిరాణి అంగడి వ్యాపారిగళు ఎందు కాణుత్తదె (కన్నడం)
గాంధీ ఇంటితనంవారు బనియా జాతివారు వారు మొదలు కిరాణ దుకాణం వ్యాపారులు అని కానవస్తున్నది.

భారతీయ భాషల అధ్యయనం చాలా సులువు. పట్టుదల,ఆసక్తి, ఉత్సాహం, ప్రేమ,నిరంతర పరిశ్రమ వంటివి అవసరం మరి!ప్రయత్నించండిక.

**- డా. నలిమెల భాస్కర్, 26-08-2022 (ఏ)**

# అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ

ప్రపంచ అంతరిక్ష వారం ప్రతి సంవత్సరం అక్టోబరు 4వ తేదీ నుండి అక్టోబరు 10వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించ బడుతుంది. మానవ ప్రగతిని మెరుగు పడటానికి కారణం అవుతున్న సైన్స్ అండ్ టెక్నాలజీకి గుర్తుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఈ దినోత్సవం జరుప బడుతుంది. 1957, అక్టోబరు 4న స్పుట్నిక్ 1అనే తొలి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని ప్రారంభించి అంతరిక్ష అన్వేషణకు శ్రీకారం చుట్టగా, 1967 అక్టోబరు 10న చంద్రునితో సహా ఇతర ఖగోళ ప్రాంతాలలో అన్వేషణ వివిధ దేశాల కార్యకలాపాల నిబంధనలపై సంతకం చేయబడింది. అక్టోబరు 4, అక్టోబరు 10 తేదీలు ప్రపంచ అంతరిక్ష చరిత్రలో చారిత్రక సంఘటనలకు గుర్తుగా 1999, డిసెంబరు 6న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ఆ రెండు రోజుల మధ్య ఉన్న వారాన్ని అంతరిక్ష వారంగా ప్రకటించ బడింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద




వార్షిక అంతరిక్ష కార్యక్రమం. "విక్రం సారాభాయ్ ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా" అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడయిన హెూమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (INCOSPAR) ను ఏర్పరచాడు.

కేరళలో త్రివేంద్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ (TERLS) నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరి తలాన్ని అధ్యయం చేయడం మొదలు పెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్ (SLV). ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉప గ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన "ఆర్యభట్ట" పేరు పెటారు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు.

ఇన్‌శాట్ – INSAT లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ (Indian National Satellite System) అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్‌ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు.

తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించే వారికి...  దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని,  అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్ఠాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి...1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువయిన ప్రదేశ మయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు "సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం". దీనినే "షార్" అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడనుండి ఎన్నో పి.ఎస్ ఎల్. విబీ జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో  చంద్రయాన్, 2014లో మంగళ్ యాన్,  2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో  ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం – అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో  ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం – ఇది ప్రపంచ రికార్డు.




**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

2017 – జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం,  దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగుళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాలు కలిగి ఉంది. ఇస్రో భారత ప్రభుత్వపు అంతరిక్ష శాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధాన మంత్రి, అంతరిక్ష కమిషన్ అధీనంలో ఉంటుంది. ఇస్రో కింది విభాగాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాలలోకి ప్రయివేటు రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్  అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించునే సామర్థ్య మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరిత గతిన అభివృద్ధి చెందటమే కాకుండా.. అంతరిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషించేందుకు వీలవుతుంది.

# రామ్‌లీలా మైదానంలో అట్టహాసంగా రావణదహనం

## రావణదహనం చేసిన ఆదిపురుష్ ప్రభాస్

న్యూఢిల్లీ,అక్టోబర్6(ఆర్ఎన్ఎ): ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో అట్టహాసంగా రావణ దహనం కార్యక్రమం జరిగింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ముఖ్య అతిథిగా హాజరై రావణ దహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు ఆయన దసరా, దీపావళి, నవరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అందరు సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఇక రావణ దహన ఘట్టాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తజనం తరలివచ్చారు. రామ్ లీలా మైదానంలో కళాకారులు ప్రదర్శించిన రామాయణ ఘట్టాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. బాహుబలి ఫ్రాంచైజీతో దేశంలోని ప్రేక్షకులందరికి చేరువైన నటుడు ప్రభాస్ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. దీంతో ప్రభాస్ నటిస్తున్న సినిమాలన్ని పాన్ ఇండియాగా రూపొందుతున్నాయి. బాహుబలి అనంతరం ఆ స్థాయి హిట్ రాకపోయినా అతడి ఫేమ్ ఏ మాత్రం తగ్గలేదు. అయితే, ప్రభాస్ తాజాగా నటించిన సినిమా 'ఆదిపురుష్' రామాయణాన్ని ఆధారంగా చేసుకుని మూవీని రూపొంది స్తున్నారు. ఈ చిత్రంలో అతడు రాముడి పాత్రను పోషిస్తున్నాడు. అందువల్ల ప్రభాస్ ఎర్రకోట వద్ద రావణ దహనం కార్యక్రమంలో పాల్గొననున్నాడు. ఢిల్లీలోని రామ్ లీలా మైదానంతో విజయ



దశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారనే సంగతి తెలిసిందే. హీరో ప్రభాస్ ఉత్సవాల్లో భాగంగా రామ్ లీలా మైదానంలో రావణుడిని దహనం చేసాడు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలు దేశాల రాయబారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు అయినట్లు సమాచారం. కోవిడ్ పరిస్థితుల్లో రెండేళ్లుగా రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించలేదు. అందువల్ల కమిటీ నిర్వాహకులు ఈ సారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# దుర్గమ్మ విగ్రహ నిమజ్జనంలో విషాదం

**నదిలోకి దిగిన 8మంది మృత్యువాత**

**కోల్‌కత,అక్టోబర్6:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు రోజున బంగాల్‌లోని జల్పాయ్‌గుడిలో పెను విషాదం నెలకొంది. దుర్గమ్మ విగ్రహ నిమజ్జనం కోసం నదిలోకి దిగిన 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గల్లంతయ్యారు. ఈ ఘటన మాల్‌బజార్ ప్రాంతంలో బుధవారం సాయంత్రం జరిగింది. ఇప్పటివరకు భక్తిశ్రద్ధలతో పూజించిన దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు వందలాది మంది స్థానికులు అనేక మందికి మాల్ నదికి వెళ్లారు. నది మధ్యలో ఉన్న ఓ చిన్న దీవి లాంటి ప్రదేశంలో నిల్చుని.. విగ్రహాలు నిమజ్జనం చేస్తున్నారు. ఇంతలోనే ఎగువ నుంచి ఒక్కసారిగా వరద పోటెత్తింది. దీవిని ముంచెత్తింది. అనేక మంది నీటిలో కొట్టుకుపోయారు. సమాచారం అందిన వెంటనే అధికారులు సహాయ చర్యలు చేపట్టారు.

## బంగారు భారతంలో సస్యశ్యామల భారతావని

# బంగారు బతుకమ్మ

మన అన్ని పండగలలో ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ .అడవి నుండి పూసిన తంగేడు గునుగుతో పాటు ప్రకృతి ఇచ్చి తీరొక్క పూలతో ప్రపంచమంతా పూలతో పూజిస్తే ఆ పువ్వులనే పూజించే సంస్కృతితో మన ఆడబిడ్డలు చేసుకునే గొప్ప పండుగ బతుకమ్మ,



ఒకనాడు దేశం స్వాతంత్రం తేవడం కోసం గణేష్ చవితిని ఉద్యమంలో ఉపయోగించుకుంటే. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ ఆట పాటలతో మహిళలనే కాకుండా సబ్ బండ వర్ణాలను ఏకం చేసి రాష్ట్ర సాధనలో ,బతుకమ్మ, కీలకపాత్ర పోషించిందనడంలో అతిశక్తి కాదు, బతుకమ్మ, పాటల లో కష్టసుఖాల పాటలతో పాటు మన చరిత్రలు, పౌరాణిక, జానపద, విప్లవ పాటలని అల్లుకొని మహిళలంతా తీరొక పూలతో బతుకమ్మ పేర్చి ఆడబిడ్డలంతా అందరూ ఒకేసారి తమ చేతుల చప్పట్లతో గళ్ళు గళ్ళు మని గాజుల మోతలతో తమ కాళ్ళ పట్టీల గజ్జల సవ్వల్లతో లయబద్ధంగా గొంతులోంచి తీయని పాటలతో మా తెలంగాణ సమాజమంతా ఒకటే అని చాటి చెప్పే అన్ని పండగల కెల్లా ప్రత్యేక పండుగ, బతుకమ్మ పండుగ తెలంగాణలో జీవన విధానంలోనే కాక మనిషి పుట్టుక నుంచి చావు వరకు ప్రతి సందర్భం పాట తోనే ముడిపడి ఉంది.

ఈ పాటనే రాష్ట్రాన్ని సాధించింది అనటంలో సందేహం లేదు. ఒకనాడు ఎట్లుండే? తెలంగాణ ఈనాడు ఎట్లా అయింది? నా తెలంగాణలో ఏ సందర్భం అయినా పాటని ముఖ్యమని చాట్ చెప్పిందే నా చరిత్ర ,

"నాగేటి సాలల్ల నా తెలంగాణ నవ్వేటి బతుకుల్లనా తెలంగాణ"

"చేతనమేదుంది రా తెలంగాణ చేలన్నీ బిల్లాయరా: అన్న కాడినుంచి . పుడమితల్ని ఒడినిండా తెలంగాణ పొలాలలో దాన్య రాశులతో ఇక మేము కొనలేం అన్నంతగా గుట్టలు గుట్టలుగా దాన్యరాసుల తో తులతూగుతుంది

ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదు, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు, అన్న కాడి నుంచి ప్రపంచం మొత్తం బిత్తరపోయే విధంగా ఆత్మహత్య లేని తెలంగాణగా నేడు అవతరించింది.

"చూడు తెలంగాణ చుక్కనీరు లేని దాన నా గోడు తెలంగాణ బతుకు పాడైన వీణ

" గోదారి గోదారి ఓహో పారేటి గోదారి చుట్టూ నీళ్లు ఉన్న చుక్క దొరకని ఎడారి ఈ భూమి:

అన్న కాడి నుంచి "నల్లని రేగడి నాగలి కర్రు నవ్వింది ఈవేళ ఏళ్ల తరబడి నిండిన పంటలు ఎంతో మురిసేలాబీ "(చెరువు చెరువు ఓయమ్మ చెరువు మా ఊరంతా పోయింది కరువు నిండింది మా ఊరి చెరువు మా ఊరందరికీ బతుకు తెరువుబీ) అనే విధంగా ఎక్కడ చూసినా ప్రాజెక్టులు చెరువులు కుంటలు కాలువలు రెండు పంటలకు ఏడాది కాలం పాటు నీళ్లు పొంగి పొర్లే లాగా వర్ధిల్లుతున్నాం "చూడు చూడు నల్లగొండ గుండె నిండా ఫ్లోరైడ్ బండ అని తెలంగాణ మొత్తం గొంతేండుతున్న కాడి నుంచి ఈరోజు మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి సురక్షిత గోదావరి నీళ్లు అందిస్తోంది.

"అద్మ రాత్రి వచ్చే ఈ దొంగ కరెంటుకు కావలెట్లా కాదురో ఈ పంటలు ఎట్లా తీద్దురో బీఅన్న కాడి నుంచి రెప్పపాటు కూడా కరెంటు పోకుండా దేశంలోనే ఎక్కడలేని విధంగా 24 గంటల కరెంటు సమకూర్చుకున్నాం

" పల్లె పల్లెనా పల్లేరులు మొలిసే తెలంగాణలో నాబీ

"పచ్చని చెట్లు మొదు వారి నై ప్రకృతి మాత చిన్న పోయినదిబీ అన్న కాడి నుంచి ఎక్కడ చూసినా హరిత వనాల తో పల్లె ప్రకృతి వనాలతో ప్రకృతి మాత పులకరించిపోతుంది.

"బీడీలు చుట్టే ఎక్కల్లారా ఓ లచ్చ గుమ్మడి బీదా బతుకులు మారలేదు ఓ లచ్చ గుమ్మడి అనే కాడినుంచి 2000 జీవన భృతి దాకా వృద్ధులైన తల్లిదండ్రులను భారంగా చూసే కాడినుంచి 2000 ఆసరా పింఛన్ తో వృద్ధుల కళ్ళల్లో మనసు నిండా సంతోషాన్ని చూస్తున్నాం .,

"దొంగ ఎదురు కాల్పుల్లో కనుమూసిన కూనలారా: "వీరులారా సూర్యులారా పల్లె తల్లి బిడ్డలారా ఒక్కరు ఒక్కరు ఒరిగిపోయి చుక్కలల్లో కలిసినారా

"నెత్తురువార నిధి ఎన్నడు ఈ తెలంగాణ పల్లెలో నేలకు రాలనిధెన్నడు

అని ఎన్నో ఎన్కౌంటర్ లు రక్తంతో తడిసిన ఈ నేలనా, ఈరోజు హైదరాబాద్ మొత్తం ఐటి రంగాలలో దేశంలో శరవేగంగా దూసుకెళ్తూ గౌటు ఉద్యోగ నోటిఫికేషన్ లతో ఎంతో మంది యువతకు ఉపాధి కల్పిస్తోంది

ఇంకా ఇవే కాకుండా ఎన్నో రంగాలలో తెలంగాణలోని అన్ని పల్లెలు ఉత్తమ అవార్డులతో భారతదేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా దూసుకుపోతున్న సంగతి కళ్ళారా చూస్తున్నాం

వలసలు వెళ్లిన వాళ్లంతా గ్రామాలకు తిరిగివచ్చి "ఆశన్న ఉషన్న అన్నదమ్ములోయి ఆశన్నా ఉషన్నల్లారా ,బీ అసైదుల హోరతి కాళ్ల గజ్జల గమ్మతి, అంటూ హిందూ ముస్లిం కులమత తేడా లేకుండా అన్ని పండుగలు కలిసి చేసుకుంటూ ఎంతో ఆనందంగా బంగారు తెలంగాణ దిశగా మనమంతా ఆనందంగా దూసుకుపోతూ... 60 ఏళ్ల ఆంధ్ర పాలన పీడ పోయింది అనుకుంటే ఇప్పుడు కొత్తగా గుజరాతోడి రూపంలో హిందూ ముస్లింల మధ్య మత ఘర్షణలు తెచ్చి, మన వనరులు సంపదలు తన్నుకు పోవడానికి మన మధ్య విష బీజాలు నాటి మన రాష్ట్రాన్ని చిన్న భిన్నం చేయడానికి చూస్తున్నారూ మన పండగలు మన సంస్కృతి మన సంపదలు మన సంతోషాలు ఇలాగే ఎల్లకాలం వర్ధిల్లాలి అంటే ఎవరి వలల చిక్కకుండా మనల్ని మనం కాపాడుకుందాం.

**-గోవురు ఒడ్డెన్న యాదవ్**
**కవి గాయకులు, ఎంపీటీసీ,**
**మదనపల్లి. నిజామాబాద్.**

## వైభవంగా ముగిసిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

**దసరా నాడు ఉదయం ఘనంగా చక్రస్నానం**

**ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం**

**విశేషంగా పాల్గొని స్వామిని దర్శించుకున్న భక్తులు**

**తిరుమల,అక్టోబర్6:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. చివరిరోజు స్వామివారికి ధ్వజావరోహణం నిర్వహించారు. ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం అయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం శ్రీవారి ఆలయం బయట పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించారు. కన్నుల పండుగలా జరుగుతున్న ఉత్సవాలను తిలకించేందుకు.. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. నయనానందకరంగా సాగిన ధ్వజావరోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన బుధవారం ఉదయం చక్రస్నానం వైభవంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీవారి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అంతకుముందు తెల్లవారుజామున 3 నుండి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 6 నుంచి 9 గంటల నడుమ శ్రీ భూవరాహస్వామి ఆలయం ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రములు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. తొమ్మిదిరోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ



సఫలమై లోకం క్షేమంగా ఉండడానికి, భక్తులు సుఖశాంతులతో ఉండడానికి– చక్రస్నానం నిర్వహించారు. ఉత్సవాలు ఒక యజ్ఞమే కనుక యజ్ఞాంతంలో అవభృథస్నానం' చేస్తారు. యజ్ఞనిర్వహణంలో జరిగిన చిన్నచిన్న లోపాల వల్ల ఏర్పడే దుష్పరిణామాలు తొలగి, అన్ని సంపూర్ణ ఫలాలు చేకూరడంకోసం చేసే దీక్షాంతస్నానం అవభృథం అంటారు. చక్రస్నానం లో శ్రీవారి సుదర్శనచక్రానికి పుష్కరిణిలో స్నానం నిర్వహించే ముందు శ్రీభూ సమేత మలయప్పస్వామికి 'స్నపన తిరుమంజనం' నిర్వహించారు. తర్వాత సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణి జలంలో ముంచి, స్నానం చేయించారు. ఆ దివ్యాయుధ స్పర్శవల్ల పవిత్రమైన పుష్కరిణి జలంలో భక్తసమూహం కూడా అదే సమయంలో స్నానం చేశారు. ఇందువల్ల ఈ ఉత్సవాలు చేసినవారికి, చేయించినవారికి, ఇందుకు సహకరించినవారికి దర్శించిన వారికి ఈ ఉత్సవ యజ్ఞఫలం లభిస్తుంది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి.రమణ దంపతులు, జార్ఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రవిరంజన్, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి దంపతులు, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు మధుసూదన్ యాదవ్, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలలలో అనూహ్యంగా పెరిగిన రద్దీ

**దర్శనానికి కనీసం 48 గంటల సమయం**

**తిరుమల,అక్టోబర్6:** శ్రీవారి సన్నిధిలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. పెరటాసి మాసం కావడంతో వైకుంఠ క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు భక్తులతో నిండిపోయి కనిపిస్తున్నాయి. నారాయణగిరి



ఉద్యానవనంలోని షెడ్లు నిండి పోవడంతో శిలాతోరణం వరకూ భక్తులుతో 4 కిలోమీటర్ల మేర క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో సర్వదర్శనానికి 48గంటలకు పైగా సమయం పడుతోంది. తిరుమలకు వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని టీటీడీ అధికారులు కోరారు.

క్యూలైన్లు శిలా తోరణం వద్దకు చేరుకున్నాయి. పెరటాసి మాసం మూడవ శనివారంతో పాటు వరుస సెలవులు రావడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగిందని అధికారులు అంటున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో శ్రీవారి దర్శనానికి 48 గంటల సమయం పడుతోంది. దసరా సెలవుల నేపథ్యంలో స్వామివారి దర్శనార్థం భక్తులు తిరుమలకు పోటెత్తుతున్నారు. శ్రీవారి దర్శనార్థం వచ్చిన భక్తుల రద్దీతో అన్ని కంపార్ట్‌మెంట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి.

దీంతో శ్రీవారి దర్శనానికి 48 గంటలు సమయం పడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. క్యూలైన్లు శిలా తోరణం వద్దకు చేరుకున్నాయి. పెరటాసి మాసం మూడవ శనివారంతో పాటు వరుస సెలవులు రావడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగిందని అధికారులు అంటున్నారు. అక్టోబర్ 4 వరకు సాధారణంగా ఉన్న భక్తుల రద్దీ అక్టోబర్ 5 మధ్యాహ్నం నుండి క్రమంగా పెరిగిందన్నారు.

## భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు

**వాగు ప్రవాహానికి కొట్టుకు పోయిన కారు**

**చెట్టు అడ్డురావడంతో ప్రాణాలు దక్కించుకున్న దంపతులు**

**వికారాబాద్,అక్టోబర్6:** ఉమ్మడి మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. వికారాబాద్ జిల్లా ధారూరు మండల పరిధిలోని నాగారం గ్రామ సమీపం వద్ద దోర్నాల గ్రామానికి చెందిన దంపతులు ప్రయాణిస్తున్న కారు వాగు ప్రవాహానికి కొద్దిదూరం వరకు కొట్టుకు పోయింది. డ్రైవర్ వాగు ప్రవాహాన్ని గమనించకుండాముందుకు తీసుకెళ్లడంతో ప్రవాహానికి కారు కొట్టుకుపో యి గట్టు వద్ద ఉన్న చెట్టు అడ్డురావడంతో వారు ప్రాణాలతో బయట పడ్డారు. కారు నీటిలో మునిగిపోగా భార్యభర్తలు కారునుంచి బయటకు వచ్చి ఎత్తయిన కొమ్మల సహాయంతో చెట్టుపైకి ఎక్కి ప్రాణాలు దక్కించుకున్నారు. వర్షం వల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

## రైతు సంక్షేమమే తమ ప్రధాన ఎజెండా

**చాలా పార్టీలకు రాజకీయం ఓ క్రీడ**

**మాకు మాత్రం రాజకీయమంటే ఓ టాస్క్**

**బిఆర్ఎస్‌తో దేశ రాజకీయాల్లో మార్పు తెస్తాం**

**దేశ వ్యవసాయరంగాన్ని గాడిలో పెడతాం**

**తెలంగాణ మోడల్‌తో ముందుకు వెళతాం**

**బిఆర్ఎస్ ప్రకటన సందర్భంగా సిఎం కెసిఆర్ వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్6:** దేశంలో చాలా పార్టీలకు రాజకీయం ఒక క్రీడలా మారిపోయిందని, తనకు రాజకీయం ఒక టాస్క్ వంటిదని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి జెండా ఎగుర వేయాలని తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా పార్టీ పేరు మార్పునకు గల కారణాలు వివరించారు. దేశంలో రైతుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందన్న కేసీఆర్.. దేశంలో అనేక ప్రాంతాలు తిరిగినప్పుడు టీఆర్ఎస్‌ను రాష్ట్రానికే పరిమితం చేస్తే అని చాలా మంది తనను అడిగినట్లు చెప్పారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని, తెలంగాణ మోడల్ దేశంలో అమలు కావాలని కేసీఆర్ చెప్పారు. బంగ్లాదేశ్‌కంటే వెనుకబడడమేంటని ప్రశ్నించారు. దేశ ప్రజల కోసమే బీఆర్ఎస్‌ను తీసుకువచ్చినట్లు వివరించారు. రైతు సంక్షేమమే ప్రధాన ఎజెండా అని స్పష్టం చేశారు. విదేశాల నుంచి ప్రాసెసింగ్ ఫుడ్‌ను దిగుమతి చేసుకోవడం దారుణమన్నారు. కర్నాటక, మహారాష్ట్ర మన మొదటి కార్యక్షేత్రాలని తెలిపారు. తొలుత అక్కడి రైతులకు మేలు జరిగేలా మొదట ప్రయత్నిద్దా మన్నారు. సమావేశానికి సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్‌ను రావొద్దని చెప్పామని, ములాయం సింగ్ యాదవ్ ఆసుపత్రిలో ఐసీయూలో ఉన్నట్లు తెలిపారు కేసీఆర్. త్వరలోనే అందరూ కలిసి వస్తారని కేసీఆర్ చెప్పారు. వచ్చే ఏడాదిలో కర్నాటకలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. కర్నాటకలో




జెండా ఎగుర వేయాలన్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ కర్నాటకలో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేస్తామన్నారు. జేడీఎస్ ఎమ్మెల్యేలు దేశమంతా కేసీఆర్‌తో కలిసి తిరుగుతారని తెలిపారు. తెలంగాణ పథకాలు బాగున్నాయన్న ఆయన.. దేశమంతా ఇలాంటి పథకాలు అమలు కావాలన్నారు. కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడని, బీఆర్ఎస్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నానన్నారు. భారతదేశ రాజకీయ రంగాన్ని ప్రభావితం చేసేందుకే మనం జాతీయ పార్టీతో ముందడుగు వేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. దేశ ప్రజల సమస్యలనే ఎజెండాగా చేసుకుని మనం జాతీయ పార్టీ జెండాను పట్టుకోని పోతున్నామని కేసీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ప్రకటన సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. దేశంలో నిర్లక్ష్యానికి గురైన మరో రంగం వ్యవసాయ రంగం. దేశంలోని రైతులు తమ హక్కుల సాధన కోసం 13 నెల్లకాలం పాటు రోడ్ల మీద ధర్నాలు చేసే పరిస్థితి తలెత్తడం దారుణమన్నారు. వనరులుండీ కూడా వాటిని సద్వినియోగం చేసుకోలేక దేశ ప్రజలు వంచించబడుతున్నారు. ఇది శోచనీయం. ఈ పద్ధతి మారాలే. మనమే మార్చాలె. మన తెలంగాణను ఎట్లయితే మనం బాగుచేసుకున్నమో.. మన దేశాన్ని కూడా మనం బాగుచేసుకోవాలె. ఈ దేశంలో సారవంతమైన వ్యవసాయ యోగ్యమైన సాగు భూమి వున్నది. పుష్కలంగా నీరువున్నది. కష్టపడి పనిచేసే ప్రజలున్నరు. ఇన్నీ వున్న తర్వాత మన దేశం ప్రపంచానికే అన్నం పెట్టాలె. పలు రకాలనై పంటలను పండించి ప్రపంచానికి అవసరమైన ఆహార ఉత్పత్తులను అందించాలె. అది వదిలి మనమే పిజ్జాలు బర్గర్లు తినడం అంటే అవమానకరమని కేసీఆర్ పేర్కొన్నారు. మనం ఛాలెంజ్‌గా తీసుకుని మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలతోని నీల్లు ఇచ్చినట్టు భారత దేశమంతా ఇవ్వలేమా? అని కేసీఆర్ ప్రశ్నించారు. దేశమంతా ఇవ్వొచ్చు. మనం అదే చిత్తశుద్ధితో దేశవ్యాప్తంగా ఇంటింటికి నల్లా నీళ్లను అందించాలన్నారు. ఇందుకు చైనాతో, పాకిస్తాన్‌తోనో, అమెరికాతోనో యుద్ధం చేయాల్సిన అవసరం లేదు. కేవలం చిత్తశుద్ధి ఉంటే చాలు?శుద్ధి చేసిన మంచి నీళ్లను దేశమంతా అందించగలమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూర్చున్న వారంతా తెలంగాణ సాధించిన యోధులు.. వీరు అదే స్ఫూర్తితో దేశ సేవ చేయడానికి సిద్ధంగా వున్నారని కేసీఆర్ తెలిపారు.

## కేంద్ర ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ తీర్మానం

**ఇసితో భేటీ అయిన వినోద్, శ్రీనివాసరెడ్డి**

**న్యూఢిల్లీ,అక్టోబర్6:** కేంద్ర ఎన్నికల సంఘంతో టీఆర్ఎస్ నేతలు వినోద్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చుతూ చేసిన తీర్మానం కాపీని ఈసీ అధికారులకు అందించారు. పేరు మార్పును గుర్తించాలని కోరారు. బుధవారం టీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశం తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ నేతృత్వంలో బృందం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమయింది. డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మకు తీర్మానం కాపీ అందించామని వినోద్ కుమార్ చెప్పారు. చట్టప్రకారం పరిశీలించి అనుమతి ఇస్తామని చెప్పారని ఆయన వెల్లడించారు.




## సిద్దిపేట మోడల్‌తో తెలంగాణ పురోగతి

**ఇప్పుడు దేశానికి తెలంగాణ మోడల్**

**కెసిఆర్ ముందుచూపున్న నేత: హరీష్**

**హైదరాబాద్,అక్టోబర్6:** దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం సిద్దిపేటలో కేసీఆర్ రాజకీయ ప్రస్థానం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సిద్దిపేట తరహా అభివృద్ధిని పరిచయం చేసిందని టిఆర్ఎస్ నేతలు అన్నారు. నాడు తన నియోజక వర్గ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం వాటర్‌షెడ్ పథకం.. అక్కడి ప్రతి ఇంటికీ.. శుద్ధి చేసిన మంచినీళ్లను అందించింది. నాడు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ప్రారంభించిన దళిత చైతన్య క్రాంతి.. దళితుల జీవితాల్లో వెలుగులు నింపింది. ఇది సిద్దిపేట మాడల్.2001లో తన జాతి ఆత్మగౌరవం కోసం.. తన ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడం కోసం.. కేసీఆర్ ఎత్తిన గులాబీ జెండా.. తెలంగాణకు విముక్తి కలిగించింది. నాటి సిద్దిపేట మాడల్.. నేడు తెలంగాణకు మాడల్ అయింది. నాటి వాటర్‌షెడ్.. మిషన్ భగీరథ అయిందని నేతలు కెసిఆర్ విజయాలను ప్రస్తావిస్తున్నారు. నాడు దళిత చైతన్య క్రాంతి.. నేడు తెలంగాణలో దళితబంధుగా మారింది. కేసీఆర్ కిట్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, బీమా.. అన్నీ కలగలిసి అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా ఇది తెలంగాణ మాడల్ నిలిపిందన్నారు. ఇప్పుడు దేశంలో రైతులు రోడ్లపై ధర్నాలు చేస్తున్నారు. దేశం గుక్కెడు తాగునీటికి కటకట పడుతున్నది. కరెంటు కష్టమవుతున్నది. ఈ పరిస్థితులు మారాలన్నారు. మన రైతుల తలరాత మారాలి. ఇందుకోసం దేశానికి తెలంగాణ మాడల్ కావాలి.





### విజయదశమి అందరికి
# విజయాలు చేకూర్చాలి
#### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు: ఎస్పీ సింధు శర్మ

**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ సింధు శర్మ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మడు రిజర్వ్ విభాగంలో జిల్లా ఎస్పీ ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో డిఎస్పీ లు ప్రకాష్, రవీంద్ర రెడ్డి, రిజర్వ్ ఇన్స్ పెక్టర్లు వామనమూర్తి, నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గమాత నిమజ్జన ఊరేగింపు
#### అందరిని ఆకట్టుకున్న శోభాయాత్ర

**గొల్లపల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాలలో శమీ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు జమ్మి ఆకు ఇచ్చి ఒకరినొకరు ఆలాయ్ బలాయ్ ఇచ్చి పుచ్చుకున్నారు. అలాగే దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని నవరాత్రులు భక్తులచే విశేష పూజలు అందుకున్న దుర్గా మాతను భవాని దీక్ష పరులు ఘనంగా నిమజ్జనం చేశారు.



దుర్గమాత ఊరేగింపు సందర్భంగా చిన్నారులు, యువతుల కోలాటాలు, భవాని మాత దీక్ష పరుల దుర్గా నామస్మరణలతో నిర్వహించిన శోభాయాత్ర అందరిని ఆకట్టుకున్నాయి. ఎస్సై దత్తాద్రి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. మండలంలో దసరా, దుర్గా మాత నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

# అడ్డగుట్టలో ఘనంగా దసరా ఉత్సవాలు

**సికింద్రాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** అడ్డగుట్ట మెయిన్ రోడ్డు తుకారం గేట్ లో జై భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా భవాని మండపంలో విజయదశమి పూజలు ఘనంగా జరిగాయి. వందల సంఖ్యలో భక్తులు ఈసందర్భంగా దుర్గామాత అమ్మవార్లను దర్శించుకొని, పూజలు చేశారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ



ప్రెసిడెంట్ గంట రాజు సాగర్ ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అసోసియేషన్ నిర్వహకులు నవీన్ ఆయనను శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంత కృష్ణారావు, యువజన నాయకులు సాయి చందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.







జగిత్యాల సాయిబాబా ఆలయంలో 104 వ పుణ్యతిథి సందర్భంగా సాయిబాబా కు పాలాభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మరియు జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్. వెంట ఉన్న పట్టణ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు



కోరుట్ల సాయిబాబా ఆలయంలో సాయిబాబా పుణ్యతిథి ని పురస్కరించుకుని గురువారం తెరాస జిల్లా అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ. శ్రావణి ప్రవీణ్ దంపతులు. వారితో పాల్గొన్న కోరుట్ల ఛైర్పర్సన్ ఆనం లావణ్య అనిల్, మెటపల్లి ఛైర్పర్సన్ సుజాత



# హరిహర సన్నిధిలో వైభవంగా ఏకాదశి వేడుకలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో, ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి పర్వ దిన వేడుకలను గురువారం సాంప్రదాయ రీతిలో వైభవంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాలనుండి, ఆర్టీసీ బస్సు లలో, ప్రైవేటు వాహనాలలో ఉదయాత్పూర్వం నుండి ఏతెంచిన భక్తులు, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, గోదావరి మాతను పూజించి, మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం దైవ దర్శనార్థం దేవాలయాల వద్ద వేచి ఉన్నారు. పర్వ దిన సందర్భంగా దేవస్థానం ఏసీ ఈఓ సంకటాల శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, రామయ్య నేతృత్వంలోని పునరుద్దరణ కమిటీ పర్యవేక్షణలో, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, సి. అ. శ్రీనివాస్ అలువాల ద్వారా, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, ఆర్చక పురోహి తులు బొజ్జా సంతోష శర్మ, సంపత్ కుమార శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, రాజగోపాల శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివా సాచార్య, వివిధ ఆలయాల అర్చకులు విధివిధాన వేదోక్త, పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పర్వ దిన పూజలు, నిత్య కళ్యాణాదులను నిర్వహించారు

**భక్తి శ్రద్ధలతో గోదావరి స్నానాలు**

ఏడాదిలో వచ్చే 24 ఏకాదశులలో "పాశాంకుశై ఏకాదశి"గా పేరెన్నికగన్న ఈరోజు యమ పాశానికి అంకుశంగా పని చేసే ఏకాదశిగా భావించ బడుతూ, మదన ద్వాదశి వ్రతానికి తొలి దినమై, పుణ్య కాలమని భావించే భక్తులు, సుదూర ప్రాంతాల నుండి ఉదయాత్పూర్వమే క్షేత్రానికి చేరుకున్నారు. దక్షిణాభిముఖంగా ప్రవ హిస్తూ, విశేష మహిమాన్వి తమైన గోదావరిలో భక్తులు, యాత్రికులు, స్థానికులు, ఉషకాల సమయంలో పవిత్ర గోదా వరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. భక్తులు దాన ధర్మాలను ఆచరించారు. గోదావరి పురోహితులచే అర్ఘ్య ప్రదాన, సంకల్పాదులను చెప్పించుకుని, గోదావరి మాతను అర్చించారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో దేవస్థానం నుండి గోదావరికి వెళ్ళి, పవిత్ర నదీ జలాలను తెచ్చి, స్థానిక మూల విరాట్టులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణు గోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాంజనేయ, శ్రీరామ, శ్రీరామలింగేశ్వరాది ఆల యాలలో ప్రత్యేక ప్రాతః కాల అర్చనలు నిర్వహించారు.

# గ్రామ గ్రామాన ఘనంగా దసరా సంబరాలు

#### జమ్మి పంచుకొని 'అలయ్ బలయ్'

**చిగురుమామిడి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మండలం లోని 17 గ్రామాల్లో ఘనంగా దసరా వేడుకలను ప్రజా ప్రతినిధులు ఘనంగా జరిపారు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ దాస సుధాకర్ ఆయుధ పూజ పోలీస్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. పలు గ్రామాల్లో జంతు బలులు, రావణ దహనాలు, షమీ పూజలు రథోశ్చవాలతో వాహన పూజలు ఘనంగా నిర్వహించారు సరదాగా సంతోషంగా సాగిన దసరా వేడుకలు సాంప్రదాయ పండుగ దసరా. ప్రత్యేకించి నూతన వస్త్రాలు ధరించి పండుగ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో సంబరంగా జరిగాయి. ఇందుర్తి గ్రామంలో డబ్బు చప్పుల మధ్య చావడి నుండి ఎల్లమ్మ గుడి వద్దకు వెళ్లి జమ్మి చెట్టుకు ఘనంగా శమీ పూజ నిర్వహించారు. పలు గ్రామాల్లో జమ్మి కొట్టడం పేరిట పొట్టేళ్ల ను బలి ఇచ్చారు. పలుగ్రామాలలో దసరా సంబరాలు కోలాహలంగా సాగాయి. కొన్ని గ్రామాల్లో రావణాసురుడి చిత్రపటాన్ని దహనం చేశారు. ఇందుర్తి తదితర గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా దుర్గామాతను శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు ఇందుర్తిలో నిర్వహించిన దుర్గామాత నిమజ్జనానికి ప్రసాద ధాత లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గారి రఘునాథ్ రెడ్డి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీకి అందజేశారు అనంతరం దుర్గామాత లడ్డును సైతం గాలిపెల్లి టింకు వేలంపాటలో 15 వేల రూపాయలకు దక్కించు కున్నారు ఎస్సై దాస సుధాకర్, సర్పంచ్ అందే స్వరూప స్వామి, ఉప సర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు చింతపూల శ్యామల అంజయ్య, పుల్లయ్య, విష్ణు డాక్టర్ శ్రీను, ఆకుల శ్రీను, సిరాజ్, టింకు కు లడ్డును అందజేయడం జరిగింది. మహిళలు, యువకులు కోలాట ఆట పాటలతో నృత్యాలు చేసి దుర్గామాతను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో దసరా సందర్భంగా జమ్మి వృక్షానికి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచు లక్ష్మణ్ పూజలు నిర్వహించడం జరిగింది. పలు గ్రామాలలో దసరా





సంబరాలు బంగారం అంటూ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు జమ్మి పంచుకొని 'అలయ్ బలయ్' తో ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దసరా రోజు హిందూ ప్రజలందరు ఇంట్లో మందు, విందులతో ఆనందంగా గడిపారు. మండల ప్రజలకు ప్రజా ప్రతినిధులు అధికారులు పలు పార్టీల నాయకులు దసరా శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉదయం నుండి రాత్రి వరకు ఎస్సై దాస సుధాకర్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# పీజీ వైద్య యాజమాన్య సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

#### నేటి నుంచి 12 వరకు ఆన్లైన్ దరఖాస్తులు

**హన్మకొండ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని పీజీ వైద్య విద్య కోర్సుల్లో యాజమాన్య కోటాలో ప్రవేశా లకు ఆన్లైన్ దరఖాస్తుల నమోదుకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నీట్ పీజీ-2022లో అర్హత సాధించిన అభ్య ర్థులు యాజమాన్య కోటాలో సీట్ల భర్తీకి ఆన్ లైన్ దరఖాస్తులను ఈనెల 5 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు. ఆన్ లైన్లో సమర్పించిన దరఖాస్తులు, సర్టిఫికెట్లను యూని వర్సిటీ పరిశీలించిన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తుంది. మరిన్ని వివరాలకు www.knruhs.telangana. gov.inను సంప్రదించాలని తెలిపింది.

# నేడు జయదుర్గ మాత మండపం వద్ద ఓడి బియ్యంతో అన్నదానం

**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జయ దుర్గ మండపం వద్ద అన్నదానం నిర్వహించబడనని నిర్వాహకులు తెలిపారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి భక్తులు సమర్పించిన ఓడి బియ్యంతో శుక్రవారం అన్న ప్రసాద వితరణ జరుపనున్నారు. భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు తెలిపారు.

జయ దుర్గా శరన్నవరాత్రోత్సవాలలో అమ్మవారికి సమర్పించి
ఒడిబియ్యాన్ని భక్తులకు ప్రసాదంగా
**అన్నదానం**
తేది: 07-10-2022 శుక్రవారము







### లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో
# దసరా ఉత్సవాలు
#### ఆశీర్వదించిన అర్చకులు నాగరాజు రమేష్

**కొడిమ్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వాహన పూజలు, సాయంత్రం షమీ పూజ నిర్వహించారు. అదే రోజు ఆలయానికి గ్రామానికి చెందిన రాగి వీరేశం- వరలక్ష్మి దంపతుల కుమారులు రాగి వెంకటేశ్వర్లు-శివ జ్యోతి, శ్రీధర్ - నళిని ల సంతానం నీరజాక్షి, సాన్విక, శ్రేష్ట, శ్రేయాన్ ల కుటుంబం శాశ్వత చందాదారులుగా 25,116 (ఇరవై ఐదు వేల ఒక వంద పదహారు రూపాయలను) విరాళంగా అందజేసినారు. ఇట్టి విరాళం అందజేసిన కుటుంబానికి అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి మంగళ శాసనములు తెలియజేయడం జరిగింది. విజయదశమి షమీ పూజలో కొడిమ్యాల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### దాతల సహకారంతో
# 'అద్దాల మేడ' నిర్మాణం
#### ముందుకొచ్చిన దాతలు సూర్యదేవర క్రాంతి దంపతులు

**భీమదేవరపల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో విజయ దశమి సందర్భంగా అద్దాలమేడ నిర్మాణం చేస్తానని బుధవారం ఆలయ ఈఓ పి. కిషన్ రావు కార్యాలయంలో సూర్యదేవర క్రాంతి



దంపతులు రాత పూర్వకంగా వినతి పత్రము ఇచ్చారు. ముఖ్య అర్చకులు నందనం సదానందం, అర్చకులు తాటికొండ వీరభద్రయ్య, మొగిలిపాలెం రాంబాబుతో మాట్లాడి ఈవోకు సూర్యదేవర క్రాంతి కుమార్ దంపతులు మేడ నిర్మాణం కోసం హామీ ఇచ్చారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులకు తెలిపి అనుమతి రాగానే సమాచారం అందిస్తామని ఈఓ అన్నారు. అనుమతి రాగానే మేడ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని క్రాంతి దంపతులు అన్నారు.

### తెరాస 'భారత రాష్ట్ర సమితి'
# జాతీయ పార్టీగా ఆవిర్భావం
#### బాణసంచా కాల్చి పార్టీ శ్రేణుల సంబరాలు


**మెట్ పల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** తెరాసను భారత రాష్ట్ర సమితిగా జాతీయ పార్టీ గా ఆవిర్భావం సందర్భంగా కోరుట్ల నియోజక వర్గంలోని మెట్



పల్లి పట్టణం కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన పల్లి చంద్రశేఖర్ రావు, రానవేని సత్య నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కోఆప్షన్ మార్గం గంగాధర్ కౌన్సిలర్స్ లంక గంగాధర్ అంగడి పురుషోత్తం మన్నేకాన్ మహిళా బీసీ మండల అధ్యక్షురాలు చింతపల్లి సురేఖ సత్యనారాయణ నవాబు జావీద్ ఆకుల ప్రవీణు ఓజెల శ్రీనివాస్ తదితర సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి బాబా పుణ్య తిథి
#### ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు

**మెట్పల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** సాయిబాబా ఆలయంలో సాయి బాబా పుణ్యతిథి పురస్కరించుకొని ఆలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్య నారాయణ దంపతులు



సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నపూజా కార్యక్రమం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, మధ్యాహ్నం పల్లకి సేవ సాయంత్రము సాయి భజన కార్యక్రమం ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహాజన్ నర్సింలు, దొంతుల రాజకుమార్, గంగుల మురళి, చొక్కయ్య, బండి సుధాకర్, రాజు సాయి సేవ భక్తులు పాల్గొన్నారు.

## గోదావరిలో దుర్గాదేవి విగ్రహ నిమజ్జనం

**ధర్మపురి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** క్షేత్రంలోని శ్రీనర్మదేశ్వర, కన్యకా పరమేశ్వరీ ఆలయాలలో నవ రాత్రి ముగింపు పూజలు నిర్వహించగా, నర్మదేశ్వర మందిరంలో, నవ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో వేరువేరుగా తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన శరన్నవ రాత్రి ఉత్సవ వేడుకల ముగింపు సందర్భంగా బుధవారం రాత్రి ప్రతిష్ఠిత దుర్గామాతల విగ్రహాలకు సాంప్రదాయ



వేదోక్త ప్రత్యేక పూజలొనరించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు శమీ అయుధ ప్రత్యేక కార్యక్రమాలు పూర్తయిన అనంతరం రాత్రి 9గంటలకు ప్రారంభించి, అశేష భక్త జనం తోడురాగా, వేద మంత్రాలతో, భగవన్నామ స్మరణలతో, దేవీ స్తోత్రాలతో, మంగళ వాద్యాలతో ఆలయం నుండి గోదావరి వరకు ఊరేగింపు నిర్వహించి, గోదావరి నది పవిత్ర జలాలలో విగ్రహాలను నిమజ్జనం గావించారు. పూజలు, అభిషేకాలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు దైవ దర్శ నాలు చేసుకున్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు

**కోహెడ అక్టోబర్ 5 (ప్రజా మంటలు):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం మైసంపల్లి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు చెడుపై మంచి విజయం సాధించిన పర్వదినాన విజయదశమి జరుపుకునే కార్యక్రమంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉప సర్పంచ్ స్వరూప కుమార్ అధ్యక్షతన మైసంపల్లి గ్రామ ప్రజల సుఖ సంతోషంగా పాడి



పంటలు గొడ్డు గోదా బాగుండాలని అమ్మవారిని వేడుకొని గంట రవీందర్ గొర్రె పిల్లల బలి ఇచ్చి అమ్మవారిని శాంతింప జేశారు. అనంతరం జమ్మి చెట్టు పూజ కార్యక్రమాన్ని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా జమ్మి పంచుకొని అలై బలై తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మల్లయ్య, కత్తెర శ్రీనివాస్, పకిడే సంపత్, సంగం శ్రీనివాస్, ఎల్లవేణి రాజు, సంగం వెంకటేశ్వర్లు, ఇప్ప సతీష్ కుమార్, గోలి వెంకటేశ్వర్, ఎల్లవేణి సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి పర్వదినాన సేంద్రియ ఎరువుల దుకాణం ప్రారంభోత్సవం

**సైదాపూర్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ, సైదాపూర్ మండల్, గజరాల ఓదెలు గుజ్జుల పల్లె ఎంపీటీసీ విజయదశమి సందర్భంగా సైదాపూర్ మండల కేంద్రంలో ఈరోజు సేంద్రియ ఎరువుల దుకాణం (ఫర్టిలైజర్ షాప్) నూతనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా, వే-సైదాపూర్ మండల ఎస్సై జున్ను ఆరోగ్యం, ఎరువుల దుకాణం (ఫర్టిలైజర్ షాప్) స్వహస్తాలతో ప్రారంభించారు, రైతు వినియోగదారులకి మొదటి బోనీని రైతుల నుంచి అందుకున్నారు. దుకాణం యజమాని,(ప్రొప్రైటర్) గజరాల ఓదెలు, గుజ్జులపల్లి ఎంపీటీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సైదాపూర్ పిఎస్ ఎస్సై జున్ను ఆరోగ్యం , శాలువాలతో సత్కరించారు. ఎస్సై జున్ను ఆరోగ్యం వినియోగదారులతో ఇలా అన్నారు, విజయదశమి రోజున ఎరువుల దుకాణం ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉందని, దుకాణదారునికి మరిన్ని విజయాల రూపంలో లాభాలని గడించాలని నేను మనస్ఫూర్తిగా దుర్గామాతని ప్రార్థిస్తున్నానని కోరారు. కార్యక్రమంలో పలువురు సైదాపూర్ మండల్ కేంద్ర వినియోగదారులు దుకాణపు యజమాని అయిన గాజరాల ఒదేలును అభినందించారు.

## టీ.ఆర్.ఎస్. మైనార్టీ ఆఫీస్‌లో మంత్రి తలసాని బర్త్ డే వేడుకలు

**సికింద్రాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ జన్మదిన వేడుకలను బన్సీలాల్ పేట డివిజన్ టీ.ఆర్.ఎస్ మైనార్టీ ఆఫీస్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మైనార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ఎస్.కే. జావీద్ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. జావీద్ ఈసందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలతో పోలిస్తే అభివృద్ధి పనులు సనత్ నగర్ నియోజకవర్గంలో ఎక్కువగా జరిగాయని, అటు సంక్షేమ పథకాలు, ఇటు అభివృద్ధి పనుల్లో దూసుకెళ్తున్న మంత్రి తలసాని



శ్రీనివాసయాదవ్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి బర్త్ డే ను పురస్కరించుకొని టీ.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలకు గోడ గడియారాలు కానుకగా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ టీ.ఆర్.ఎస్. మైనార్టీ విభాగం ప్రెసిడెంట్ ఎస్.కే.జావీద్, మైనార్టీ నాయకులు రుక్ముద్దీన్, ఎం.ఏ. రజాక్, ఎండీ.అబ్బాస్, ఎండీ. అయూబ్ హుస్సేన్, చాంద్, షాబుద్దీన్, అన్వర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి తలసాని బర్త్ డే వేడుకలు

### కార్యకర్తలకు వాల్ క్లాక్‌ల పంపిణీ

**సికింద్రాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం బన్సీలాల్ పేట డివిజన్ లో టీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక హోమ్ ఫర్ డిసెబెలెడ్ లో కేక్ కట్ చేసి, చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకొని సీఎం కేసీఆర్, మంత్రి తలసాని ఫోటోలతో ప్రత్యేకంగా తయారుచేసిన గోడ గడియారాలను డివిజన్ లోని పార్టీ నాయకులు, కార్యకర్తలకు కానుకగా అందచేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి మాట్లాడుతూ.... హరిజన, గిరిజన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జరగని అభివృద్ధి పనులు మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో జరిగాయని కొనియాడారు.



తాము ఎప్పటికీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కు రుణపడి ఉంటామన్నారు. ఎల్లవేళలా తలసాని వెంట నడుస్తమన్నారు. కొత్త జాతీయ పార్టీ బీ.ఆర్.ఎస్ దేశ ప్రజల ఆదరణ తప్పకుండా చూరగొంటుందని, తెలంగాణలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు తమ రాష్ట్రాల్లో కూడ అమలు కావాలన్న కోరిక దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజల మదిలో ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుర్మ లక్ష్మీపతి, ఎండీ అబ్బాస్, నాగభూషణం, కుషాల్, ప్రేమ్ కుమార్, రాజేందర్, శాంతికుమార్, మురళీకృష్ణ, సత్తి, జావీద్, రుక్ముద్దీన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 'గాంధీ'కి పాలాభిషేకం

**కొడిమ్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో కొడిమ్యాల పట్టణ ఆర్య వైశ్య



సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణ అధ్యక్షుడు కొండూరి సురేష్ అంగడి బజార్‌లో గల గాంధీ వద్ద కొబ్బరికాయ కొట్టి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆర్య వైశ్య సభ్యులు, నాయకులు గాంధీకి పాలాభిషేకం చేశారు. అధ్యక్షులు కొండూరి సురేష్ మాట్లాడుతూ.... కోల్ కత్తా లోని ఓ కూడలిలో అఖిల భారత హిందూ మహా సభ నెలకొల్పిన దుర్గామాత విగ్రహం లో మహిషాసురుడి స్థానంలో గాంధీని పోలిన బొమ్మను నెలకొల్పినారు, దానిని పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున తప్పుగా ఖండిస్తున్నాం. జాతి పితను అవమానించిన యావత్ దేశాన్ని అవమానించినట్లే ఇందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటివి మరోసారి జరగ వద్దని అని నిరసనగా కొడిమ్యాల మండల కేంద్రంలోని గాంధీ కి పాలాభిషేకం చేయడం జరిగినది అని అన్నారు. పట్టణ ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొంజర్ల రవీందర్ మాట్లాడుతూ.... గాంధీని అవమానించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఇలాంటివి మరల జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని, మరల జరగకూడదని అందరం కలిసి పాలాభిషేకం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండూరి సురేష్, ఉపాధ్యక్షులు కొంజర్ల రవీందర్, రాగి రఘునందన్, ప్రధాన కార్యదర్శి కొండూరి హరీష్, కోశాధికారి కోటగిరి శ్రీనివాస్, వైశ్య సభ్యులు చింత సత్యనారాయణ, రాగి సుధాకర్, మోటూరి శంకర్, కొత్త సాగర్, కొండూరి రవీందర్, మురికి శ్రీనివాస్ ఎరవెల్లి ప్రభాకర్, కొండూరి నారాయణ, జిడిగె వినోద్, నాయకులు ఎర్రోజు శ్రీనివాస్, అంకం జనార్ధన్, దీకొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై దాస సుధాకర్

**చిగురుమామిడి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మండలంలోని యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. సైబర్ జాగృక్త



దినోత్సవాన్ని పురస్కరించుకుని చిగురుమామిడి మండల కేంద్రంలో యువకులతో ఏర్పాటు చేసిన సైబర్ నేరాల అవగాహన సదస్సు కు ఎస్ఐ సుధాకర్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బందిపోటు నేరాలు గాని, దొంగతనాలు గాని, దారిదోపిడిలు గాని తగ్గిపోయాయని, సీసీ కెమెరాల వల్ల, సెల్ఫోన్ డాటా రికవరీ వల్ల, సెల్ ఫోన్ టవర్ లొకేషన్ ల వల్ల ముఖ్యమైన నేరాలన్నీ తగ్గుముకం పట్టాయని కానీ సైబర్ నేరగాళ్లు ప్రజల యొక్క అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని రెచ్చిపోతున్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థి నుంచి వృద్ధుని వరకు అవగాహన లేకపోవడం వల్ల సైబర్ నేరాల బారిన పడుతున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే అవగాహన మరియు అప్రమత్తత చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత మొబైల్ ఫోన్ మరియు ఇంటర్నెట్ వాడకం చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, అనవసరమైన అప్లికేషన్లని డౌన్లోడ్ చేయకూడదని, అపరిచిత ఫోన్ కాల్స్ కి సమాధానం ఇవ్వకూడదని, ఆన్లైన్ లోన్ యాప్స్ ని వాడకూడదని, అసభ్యంగా ఉన్న అప్లికేషన్స్ ని డిలీట్ చేయాలని



ఆయన కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడమే కాకుండా, తెలియకుండా సైబర్ నేరాల బారిన పడినవారు దరఖాస్తు ఇవ్వడానికి వెనకాడకూడదని పోలీస్ స్టేషన్ కి రావడం ఇబ్బందిగా ఉంటే ఆన్లైన్లో తమ యొక్క దరఖాస్తుని ఇవ్వాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ అయినా 1930 గాని ఎన్సిఆర్పి పోర్టల్ లో గాని తమ యొక్క దరఖాస్తు ను నమోదు చేయాలని తెలిపారు. సైబర్ నేరం ద్వారా ఎవరైనా డబ్బు పోగొట్టుకున్నట్లయితే 24 గంటల లోపల ఎన్సిఆర్పి లేదా 1930 నెంబర్ కి కాల్ చేసి దరఖాస్తుని నమోదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో చిగురు మామిడి ఎస్సై దాసు సుధాకర్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ తిరుపతి గౌడ్ కానిస్టేబుళ్లు మురళీధర్, ఉదయ రాజశేఖర్, ఆలీ మరియు ఇందుర్తి ఉపసర్పంచ్ సతీష్, వార్డ్ మెంబర్ విష్ణుమాచారి మరియు మండలంలోని యువకులు పాల్గొన్నారు.

## నిరుపేద పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### - శ్రీరక్ష సేవ సమితి

**రాయికల్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గట్టుపెల్లి శివ భార్య చనిపోయిందని మనస్థాపంతో



ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించడంతో అతని తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఎలాంటి ఆర్థిక చేయూతలేక కడు పేదరికంలో చిన్నపాటి రేకుల షెడ్డులో దుర్భర జీవితం గడుపుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీ రక్ష సేవాసమితి కార్యవర్గం మరియు సభ్యుల నుండి సేకరించిన 7500/- ఏడు వేల ఐదు.వందల రూపాయలు ఆయన తల్లిదండ్రులకు అందజేసి ఆర్థిక సహాయం చేశారు సందర్భంగా అధ్యక్షులు కొత్తపెల్లి గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల సతీష్ లు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వాలనే సదుద్దేశంతో సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నార్తులైన వారికి ఆపదలో ఉన్న వాళ్లకు ప్రతి ఒక్కరు అండగా ఉండడమే మనిషి తత్వం అదే మానవత్వం అని ఆ దిశగా అందరూ ముందుకు సాగితే అందరి కష్టాలు తుడిచెయ్యవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రక్ష సేవా సమితి కోశాధికారి మోర నరేష్, ఉపాధ్యక్షుడు కొడిమ్యాల రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శులు కట్టెకోల రమణనందం, కైరం శ్రీనివాస్, తోట రాజన్న, సామల్ల రాజ్ కిరణ్, కుందారపు రమేష్, బండి ప్రవీణ్, సింగు శ్రీధర్, ఉడుత రాంసురేష్, సిద్ధం శెట్టి శశి కుమార్, దాసరి హరిప్రసాద్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పండగ రోజున తాటిపల్లిలో విషాదం

### నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన పూజారి

**మల్యాల అక్టోబర్ 05 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని తాటిపల్లి గ్రామంలో మార్కండేయ గుడిలో దుర్గామాత నవరాత్రులు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈరోజుకి నవరాత్రులు పూర్తి అవడంతో ఉదయాన్నే పూజా కార్యక్రమాలు అన్ని ముగించుకొని మధ్యాహ్న సమయంలో నిమజ్జనానికి ఎంతో ఉత్సాహంతో గ్రామ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఆ ఉత్సాహం ఎంతో సేపు లేదు. గ్రామంలో విషాదం చోటు చేసుకుంది గ్రామస్తుల ను కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే తాటిపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనానికి దగ్గర లో ఉన్న ఎస్ఆర్ఎస్పి కెనాల్ లో నిమజ్జనం చేయడం కోసం యువకులు గ్రామస్తులు పూజారి వెళ్లారు. నిమజ్జానికి ముందు ఇత్తడి



విగ్రహాన్ని పూజారి బింగి ప్రసాద్ (44). శుద్ధి చేయడానికి కెనాల్ లో మెట్లు దిగి పూజారి విగ్రహాన్ని శుద్ధి చేస్తుండగా కాలుజారి కెనాల్ లో పడిపోవడంతో నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా కొందరు యువకులు హుటాహుటిన కెనాల్ లో దూకి కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే రెండు మూడు సార్లు నీటిలో మునుగుతూ తేలుతూ గ్రామస్తుల ముందే కొట్టుకుపోయాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. పూజారికి భార్య కుమారుడు, కూతురు, ఉన్నారు. కెనాల్ వద్ద కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. గాలింపు చర్యలు చేస్తున్నారు.



## టిఆర్ఎస్ బిఆర్ఎస్ జాతీయ పార్టీగా ఆవిర్భావం

### పార్టీ జెండాతో హర్షాతిరేకాలు

### గొడిశాల సమ్మయ్య గౌడ్

**ఎల్కతుర్తి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ స్థాపించిన సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద స్థానిక నాయకులు పార్టీ జెండా తో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.... గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని అనేక సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టారని అలాగే అన్ని రాష్ట్రాలు సీఎం కేసీఆర్ వైపు చూస్తున్నాయని తెలిపారు. కెసిఆర్ లాంటి నాయకుడు మా రాష్ట్రానికి కావాలని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ ఎంపీటీసీ పిట్టల మహేందర్, టిఆర్ఎస్వి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గొడిశల వినయ్ గౌడ్, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోలి అఖిల్, కార్యదర్శి జడ్సన్, సమ్మయ్య మహిపాల్ రెడ్డి, రాజ్ కుమార్ స్వామి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### వేడుకల్లో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి

**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని ఉప్పరిపేట పద్మనాయక సంఘంలో మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. తంగేడు, బంతి, గునుగు, చామంతి, కట్ల తదితర రంగు, రంగుల పూలతో అందంగా



పేర్చిన బతుకమ్మలను ఉప్పటిపేటలోని కూడలి వద్ద ఉంచి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింభించే పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ మహిళలు వలయకారంగా తిరుగుతూ సంబరాలను జరుపుకున్నారు. తెలంగాణలో నూతన వస్త్రాలు ధరించిన మహిళలు సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆడి, పాడిన తదనంతరం నిమజ్జనం చేశారు. వేడుకల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మీ దేవెందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. నిమజ్జనం అనంతరం సత్తు పిండి వాయినం ఇచ్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు, పద్మ నాయక సంఘం మహిళలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల దసరా సమ్మేళనం

**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్, జగిత్యాల జిల్లాశాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు



కాలనీలో గౌరిశెట్టి భవన్ లో దసరా సమ్మేళనం ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా మహిళలకు బతుకమ్మ పురస్కారాలు, పురుషులకు దసరా పురస్కారాలు అందజేశారు. దసరా పండుగ సందర్భంగా మంగళవారం మహర్నవమి రోజున పెన్షనర్స్ సమస్యలపై, దసరా, బతుకమ్మ పండుగల విశిష్టత,తెలంగాణ సాంప్రదాయాలపై హరి అశోక్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో 12 మంది మహిళలకు బతుకమ్మ, 12 మంది పురుషులకు దసరా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారిగా గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, రఘుపతి, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, యాకూబ్, అశోక్ రావ్, డిండిగాల విఠల్, కొయ్యడ సత్యనారాయణ, నర్సయ్య, నారాయణ, కరుణ, విజయ లక్ష్మీ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల్ అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సాయిబాబా 104వ పుణ్యతిథి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ సాయి బాబా ఆలయంలో పాలాభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గ్రంధాలయ చైర్మెన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ మాధవి లత దంపతులు. పాల్గొన్న మనాల కిషన్, నాగుల కిషన్, చేని నగేష్ తదితరులున్నారు.

## మరుగున పడ్డ మట్టి పరిమళం

# మామిండ్ల సాయిలు

**అక్టోబర్ 7న సాయిలు 22వ వర్ధంతి సందర్భంగా....)**

సింహాలు తమ చరిత్ర తాము రాసుకోకపోతే వేటగాళ్లు చెప్పిందే, రాసిందే చరిత్రగా చలామణీ అవుతుంది. అదే నేటికీ కొనసాగుతుంది. సమాజ పరిణామ క్రమంలో ఉత్పత్తి శక్తుల, శ్రమ పాత్ర విస్మరించరానిది. అలాంటి పాత్రే మామిండ్ల సాయిలుది. శ్రమైక జీవన సౌందర్యం ఏంటో సాయిలు జీవికను చూస్తే అవగతమవుతుంది. సాయిలు సాహిత్య, సమగ్ర జీవిత చరిత్ర మనకు అందుబాటులో లేదు. కవిగా, కళాకారుడిగా, రచయితగా, కమ్యూనిస్టు ఉద్యమ జీవిగా కొనసాగిన సాయిలు మరుగున పడ్డ మట్టి పరిమళంగా మిగిలిపోవడం విషాదమే మరి.

అతను పసుల కాపరి. ఇసుక మేటలపై ఓనమాలు దిద్దాడు. సామాన్యుడు ఆసామాన్యుడు అయ్యాడు మామిండ్ల సాయిలు. ప్రస్తుత జనగాం జిల్లా పాలకుర్తిలో 1930లో మామిండ్ల లక్ష్మీదేవి, సోమయ్య దంపతులకు చివరి సంతానంగా సాయిలు జన్మించారు. పాలకుర్తి ఆదికవి పాల్కురికి సోమనాథుడు జన్మస్థలంగా ప్రసిద్ధి చెందింది. ఆరు శతాబ్దాల తర్వాత సోమనాధుడి తర్వాత కవిగా ఆ గ్రామంలో సాయిలు నిలిచారు. పూర్వం పాలకుర్తి గ్రామం ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉంది). సాయిలు కేవలం రెండున్నర మాసాలు రాత్రి బడికెళ్లి పాలకుర్తి సాహిత్య క్షేత్రంలో కారుచీకట్లో కాంతిరేఖ నిలిచారు. తనకంటూ ప్రత్యేకతను లిఖించుకున్నారు. తన వృత్తాంతాన్ని తానే ఇలా పరిచయం చేసుకున్నారు.

"ధరణు పాలకుర్తి పురమున వెలసినా
మామిండ్ల వంశమును క్షేమముగనూ
తల్లి లక్ష్మీదేవి తండ్రి సోమయ్యయు
మతిమంతుల వారి సుతుడనయ్యా
ఓపికతో వినుడి నా పేరు 'సాయిలూ'
అక్షరాభ్యాస నిరాత్యుతుడనూ
పెంట గడ్డలపైన పేపర్లు గాలికి కొట్టుకుపోవంగా
పట్టుకొనియూ
ఇదే ఇ, ఈయని, అదే అ, ఆయని సంతోషమందు
చదువుకొంటి.."

అని ఎదిగిన తీరును, తన నేపథ్యాన్ని పేర్కొన్నారు. అక్షరం విలువ తెలిసిన సాయిలు చదువు జీవితానికి వెలుగు బాట అని చెప్పిండు.

"రాత్రి బడికి పోదాము రారా ఓ రైతన్నా
నేత్రములకు వెలుగు తెచ్చుకోరా ఓ కూలన్నా
ఊరురుకు రాత్రి బడి పోరగాళ్ళు చదువుట
కూళ్లు చేసి బతికే వయసోల్లు గూడా వస్తారట"..

గేయంలో చదువుకుందామని, చదువు విలువ తెలుసుకోమని సందేశం ఇచ్చిండు. వడ్డీ వ్యాపారులు నిరక్షరాస్యులను దోచుకునే తీరును సవివరంగా వివరించాడు సాయిలు. ఆయన 10, 15 ఏళ్ల ప్రాయంలో రైతాంగ సాయుధ పోరాటం తీవ్రరూపం దాల్చింది. ఆ పోరాటం సాయిలుపై తీవ్ర ప్రభావం చూపింది. భూస్వామ్య, పాలక ప్రభువుల దోపిడీ విధానాన్ని వ్యతిరేకించే సాయిలూ నా బాల్యంలో తన బాల్యంలో పీడితా ప్రజలు ఎదుర్కొన్న భయానక దృశ్యాలు ఆయన కళ్ళ ముందుంచారు.

"అంత లోపల వచ్చే ఆంధ్ర మహాసభ
దేశమంతట నిండి పూసి పారే
ఈడికి దగ్గర విసునూరు గ్రామము
రాపాక వంశమున బాబు దొరయూ
భుజంపైన తుపాకీ నిజాము మిలిటరీ
బజా బజారంతట రజాకార్లే..
ఊల్లే ప్రజలను బట్టి వళ్ళు బల్గొట్టగా
తల్లి పిల్లల గొస తల్లడిల్లే.." నని తలుచుకున్నారు.

ఆనాటి పోరాట పరిస్థితుల్ని తన జ్ఞాపకాల్లో సాయిలు వివరించారు. నిజాం నవాబు నమ్మిన బంటు, రజాకార్ల ఉప సేనాధిపతి, విస్నూర్ దేశ్ముఖ్ రాపాక రామ చంద్రారెడ్డి దమన నీతిని సాహిత్యం ద్వారా ఎండగట్టారు. పల్లెల్లో ఆనాడు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలపై వారి హృదయం తీవ్రంగా స్పందించింది. బాబు దొర పాలకుర్తిపై దాడులు జరిపి, హత్యలు చేసినప్పుడు సాయిలు గొర్రెల మందలో దాక్కుని ప్రాణాలతో బయటపడ్డారు. సాయిలు సోదరుడు తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు మామిండ్ల ఐలయ్య, వారి కుటుంబ సభ్యులు కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రత్యక్ష, పరోక్ష సహకారం అందించారు. కమ్యూనిస్టు ఉద్యమానికి అండగా ఉన్నందుకు వీరి



పెద్దన్న మామిండ్ల రామయ్యను పోలీసులు ఒళ్లు హూనమయ్యేలా చితక్కొట్టారు. సాయిలుకు మార్క్సిజం, లెనినిజం గురించి పెద్దగా తెలియక పోయినా కమ్యూనిస్టు ఉద్యమాలను బలపర్చారు. తన భావాలకు అనుగుణంగా జీవితాన్ని తీర్చిదిద్దుకున్న నేపథ్యం ఆయనలో కనిపిస్తోంది. జానపదాలపై ఉన్న మక్కువే ఆయన్ని కవిగా నిలబెట్టింది. పాటల్లోనే గద్య, పద్యాలు అల్లారు. పదం పదం కలిపి పాటలను కై కట్టారు. పల్లె సుద్దులు, వీధిభాగవతాలు, భజన కీర్తనలు ప్రదర్శనలో అనేక గ్రామాల్లో ప్రదర్శించారు. గాయకుడిగా, కళాకారుడిగా, రచయితగా, గురువుగా రాణించారు. ప్రజా కలలతో ప్రజల మెప్పు పొందారు. అదే సమయంలో ఉద్యమ కారుడిగా జీవించారు.

1992 డిసెంబర్ లో ఉధృతంగా సాగిన సారా నిషేధ ఉద్యమంలో స్థాయిలో అగ్రభాగాన నిలిచారు. నిరాహార దీక్షలో సైతం పాల్గొని పాటలు రాసి పాడి వినిపించి ప్రజానీకాన్ని చైతన్య పరిచారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా – ప్రజల సంక్షేమం అని చాటి చెబుతూ పోరాటాన్ని కొనసాగించారు.

"ఏందిరా నీ బుద్ధి మానవు ఎందుకు
ఎవరు చెబితే వినవు
మందిలో మంచి మాటలు బలికియూ
సందుల బడి పోయి సారాతాగి వస్తావు
సారా తాగొద్దని ఊరంతా సాటించి
పోరగండ్లతో పొట్లాలు తెమ్మంటావు
సారా తాగి ఇల్లు చేరా వచ్చి మంచి కూర వండలేదని
కుండలెత్తి వేస్తావు.."

అని సారా రక్కసిపై గళం విప్పారు. మేడిపండు చందంగా వ్యవహరించే ప్రబుద్ధుల బండారాన్ని ఇందులో బయటపెట్టాడు. సారా ఆ పర్యావసానాలను విశ్లేషించి చెప్పారు.

మరొక సందర్భంలో ఆయన మా ఇంటి ముందు చెలకలో అందెము చేను పంట వేశారు. దానికి కాపలా కోసం వచ్చిన సాయిలు అక్కడికి పశువులను కూడా తోలుకుని వచ్చారు. తుమ్మ చెట్టు నీడలో చదువుకుంటున్న మాతో సరదాగా కాలక్షేపం చేశారు. అప్పటికే మా ప్రభుత్వ పాఠశాలలో ఆయన పాటలు విన్న మేము కథ చెప్పమని కోరగా "కాకులు పెంచిన కోయిల" కథ పాట రూపంలో చెప్పారు. కాకి గూటిలో కోయిల గుడ్లు పెడుతుంది తప్ప ఏనాడు గుడ్లపై పొదిగి పిల్లలు చేసి ఎరుగదు. ఆ గుడ్లపై పొదిగి పిల్లలు చేసేది కాకియే, మాతృ ప్రేమకు నోచుకోని కోయిలపై ఆ జానపద కవి ఇలా స్పందించారు.

"కాకులు పెంచిన కోయిలా – లోకుల కెంతో మహా కళా / ఆకుల చాటున దాగుడుమూతలు – ఏక కంఠంతో నీవెవరిని పిలిచెదెవో... / అమ్మ నాన్నను రమ్మని పిలుచుచు – కమ్మని పలుకులతో...
కొమ్మలతో.. దానిమ్మలతో.. నీ నెమ్మదితో.. జుమ్మున మోగే తుమ్మెదతో.. అంటూ సాయిలు కోయిలను పలుకరిస్తూ, కోయిల కన్నీటి గాధని కోయిల గానమై తన కంఠంతో పాడి వినిపించారు.

సాయిలు ఒకసారి చింతల్ల చెలకలో అరక దున్నుతున్నప్పుడు అక్కడ చెట్లపై కోయిల పిల్లలను కాకి పోడుచుచున్న దృశ్యం కనిపించింది. కావు.. కావు.. అని కాకి, కుహూ.. కుహూ.. అని కోయిల పిల్లలు కూయటాన్ని, వాటి మధ్యనున్న గొడవను గ్రహించారు. అప్పటికప్పుడే ఈ పాటను కై కట్టినట్లు ఆయన చెప్పారు. నేటికీ ఆ పాట ఇప్పుడే విన్నట్లు అనిపిస్తుంది. సాయిలు తన రచనల్లో సామాజిక అంశాలకు చోటుకల్పించారు. జానపద గేయాలు, కవితలు ఎన్నో రాశారు. అవన్నీ ఇప్పుడు అందుబాటులో లేకపోవడం సాహితీప్రియులు దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. మత్స్యకారుల కుటుంబంలో జన్మించి తనకుతానే సాటిగా, సాహితీ రంగంలో విశేష కృషి చేసిన సాయిలను తొలుత సోమనాథ కళాపీఠం గుర్తించింది. ఆయన ప్రతిభకు తగినట్టు 'బతుకు బాటలు పాడేటి భక్తి పరుడు' అంటూ కీర్తించింది. జానపద బ్రహ్మ బిరుదు ఇచ్చి 1993 సంవత్సరం లో ఘనంగా సన్మానించింది. తర్వాత పలు సంస్థలు సత్కారాలు చేశాయి, ప్రముఖుల సన్మానాలు లభించాయి. సాయిలు రాసిన పాటలు ఆకాశవాణిలో ప్రసారమయ్యాయి. పలు పత్రికల్లో కవితలు ప్రచురింపబడ్డాయి. సాయిలు ఎదిగేందుకు ఎదిగిన మనిషి. అనారోగ్యంతో అక్టోబరు 7, 2000 సంవత్సరంలో అనారోగ్యంతో మరణించారు. భౌతికంగా దూరమైనా సాయిలు సాహిత్యం ప్రజల్లో నిలిచింది. వారి కళారూపాలు ప్రజల్లో పరివ్యాప్తమయ్యాయి. సాహితీవనంలో సాయిలు చిరస్మరణీయులయ్యారు

ఆది కవి పాల్కురికి సోమనాథుడు జన్మించిన గడ్డపై పరిమళించిన మామిండ్ల సాయిలుకు సరైన గుర్తింపు లభించలేదు. పాలకులచే, ప్రభుత్వాలచే నిర్లక్ష్యానికి గురి కాబడ్డారు. మన సంస్కృతి, మన చరిత్ర, మన సాహిత్యం అని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో గొంతెత్తిన కవులు, రచయితలు, మేధావులు, ఉద్యమకారులు, అనేకులు సాయిలు లాంటి మహానుభావులను వెలుగులోకి తీసుకు రాలేదు. స్వరాష్ట్రం ఏర్పడి ఎనిమిదేళ్లు గడిచినా గుర్తింపుకు నోచుకోలేదు. ప్రస్తుత కవుల్ని, రచయితల్ని, కళాకారులను కొందరికి మాత్రమే ఉత్సవాల సమయంలో సన్మానాలు, సత్కారాలు, ప్రోత్సాహకాలు అంటూ హడావుడి చేసి చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం. కవులు, కళాకారుల జయంతి వర్ధంతులు జరపడంలో కులం ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఆధిపత్య కులమైతే చాలు వారికి పట్టం కడతారు. అనగారిన తరగతుల వారయితే విస్మరించడం కనిపిస్తుంది. ఇలాంటి స్థితి ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. ఇప్పటికైనా సాయిలుకు తగిన గుర్తింపు లభించాలని, వారి సాహిత్యానికి పాఠ్యాంశాల్లో చోటు లభించాలని కోరుకుందాం.

**వ్యాసకర్త:**
**మామిండ్ల రమేష్ రాజా**
**పాలకుర్తి,**
**సెల్ : 7893230218**



---

### నేను సైలెంట్‌గా ఉండడమే

# పవన్‌కు మద్దతు

**భవిష్యత్‌లో పవన్‌కు ప్రజలు ఏలే అవకాశం ఇస్తారేమో**

**గాడ్‌ఫాదర్ ప్రీ రిలీజ్ వేడుకల్లో చిరంజీవి సంచలన వ్యాఖ్యలు**



నేనొక పక్క, తనొక పక్క ఉండటం కంటే.. నేను పాలిటిక్స్ నుంచి ఎగ్జిటై.. సైలెంట్‌గా ఉండటమే తమ్ముడికి హెల్ప్ అవుతుందని భావిస్తున్నాను.. అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. అక్టోబర్ 5వ తేదీన దసరనాఉ పురస్కరించుకుని ఆయన నటించిన 'గాడ్‌ఫాదర్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోన్న సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్రయూనిట్ మొత్తం హాజరైంది. ఈ కార్యక్రమంలో.. తమ్ముడు పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ కి మీ మద్దతు ఉంటున్నట్లుగా గతంలో ప్రకటించారు.. ఇప్పటికీ ఆ మాటపైనా ఉన్నారా? అని మీడియా అడిగిన ప్రశ్నలకు చిరంజీవి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ' 'నేను పాలిటిక్స్ నుంచి ఎగ్జిటై.. సైలెంట్‌గా ఉండటమే.. మా తమ్ముడికి హెల్ప్ అవుతుందని అనుకుంటున్నాను..' ఇలా అని ఉంటానేమో తెలియదు నాకు. నా మద్దతు నా తమ్ముడికి అని స్ట్రాంగ్‌గా అని నేనెక్కడా మాట్లాడలేదు. భవిష్యత్‌లో చేస్తానేమో తెలియదు.. అతను నా తమ్ముడు. నా తమ్ముడులోని నిబద్ధత, నిజాయితీ చిన్నప్పటి నుంచి నాకు తెలుసు. ఎక్కడా పొల్యూట్ కాలేదు.. అంతటి నిబద్ధత ఉన్న నాయకులు మనకు రావాలి. వాడు ఏ పక్షాన ఉంటాడు.. ఎటుంటాడు, ఎలా ఉంటాడనేది.. భవిష్యత్‌లో ప్రజలు నిర్ణయిస్తారు. అలాంటి వాడు రావాలనే నా ఆకాంక్ష. దానికి ఖచ్చితంగా నా మద్దతు ఉంటుంది. నేనొక పక్కన, తనొక పక్కన ఉండటం కంటే.. నేను విత్ డ్రా చేసుకుని సైలెంట్ అయిపోవడంతో అతను పైపైకి వస్తాడు.. భవిష్యత్‌లో మంచి నాయకుడు అవుతాడు. ఏమో.. ఏలే అవకాశం ప్రజలు ఇస్తారేమో.. అని నేను భావిస్తాను.. అలాంటి రోజు రావాలని కూడా కోరుకుంటున్నాను.. అని చిరంజీవి చెప్పుకొచ్చారు.

---

# డయాలసిస్ రోగులకు అండగా తెరాస ప్రభుత్వం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్రశేఖర్ గౌడ్


### 28 మంది రోగులకు ఆసరా పెన్షన్ కార్డులను అందజేత

**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** డయాలసిస్ రోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఐఎంఏ భవన్లో 28 మంది డయాలసిస్ రోగులకు ఆసరా పెన్షన్ కార్డులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దేశంలో వికలాంగులకు 3వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో వైద్యానికి పెద్ద పీట వేశారని,జిల్లా కు మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి ది అని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో 100 కి పైగా వైద్యులు ఉన్నారని ప్రజలు వారి సేవలను వినియోగించుకోవాలని అన్నారు. డయాలసిస్ పేషెంట్ లకు ఉచిత అర్టిసి బస్ రవాణా సౌకర్యాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్ బోనగిరి సురేష్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,



ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, ఆరోగ్య మిత్రులు రాజశేఖర్, సతీష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

---



# ఆదిపురుష్ పాత్ర తీరుపై విమర్శలు

ఆదిపురుష్ సినిమాలో రావణాసురుడి పాత్రను చూపిస్తున్న తీరుపై దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. రావణపాత్ర పాక్ ఉగ్రవాదిలా ఉందన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. శివభక్తుడిగా ఉండే రావణుడు ఇలా ఉగ్రవాది రూపంతో ఏంటన్న విమర్శ దుమారం రేపుతున్నాయి. దేశవ్యాప్తంగా ఎంతోమది సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'ఆదిపురుష్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి ఓం రౌత్ దర్శకుడు. రాముడిగా ప్రభాస్ , సీతగా కృతి సనన్, రావణుడిగా సైఫ్ అలీఖాన్ నటించారు. షూటింగ్ ఎప్పుడో పూర్తి చేసుకున్న ఈ చిత్ర టీజర్‌ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న విడుదల చేసింది చిత్రబృందం. అయోధ్యలోని సరయు నది ఒడ్డున జరిగిన భారీ స్థాయిలో ఓ ఈవెంట్‌ని ఏర్పాటు చేసి మరి టీజర్‌ని విడుదల చేశారు. ఈ టీజర్ విడుదలైన కొద్ది గంటల్లోనే మిలియన్ల కొద్ది వ్యూస్ సాధించి రికార్డులు క్రియేట్ చేసింది. ఎంతోమంది ప్రభాస్ ఫ్యాన్స్ సూపర్ అంటూ సోషల్ మీడియా వేదికగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదే సమయంలో ఈ టీజర్ నచ్చని మరి కొంతమంది నెటిజన్లు ప్రభాస్‌ని, ఓం రౌత్‌ని, మూవీ మేకర్స్‌పై విమర్శలు గుప్పించారు. ప్రభాస్ లుక్కు దగ్గర నుంచి మూవీలో యానిమేషన్ వరకూ అన్నింటిపైన ట్రోలింగ్ చేశారు. ముఖ్యంగా.. ఇందులో రావణుడిగా సైఫ్ అలీఖాన్ లుక్ మీదైతే విపరీతమైన విమర్శలు చేశారు. ఇందులో.. ఓ నెటిజన్ అయితే బ్రిటీష్ టీవీ షో 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' షోతో పోల్చారు. అందులో.. రావణుడు ఓ రాక్షస పక్షి మీద వస్తున్న పిక్‌ని షేర్ చేసి.. 'ఏంటి రావణుడు కూడా టార్గేరియన్ హా' అంటూ వెటకారంగా రాసుకొచ్చాడు.

ఈ పోస్టుపై పలువురు స్పందిస్తూ.. 'అవును వాళ్లకి చాలా ఏళ్ల ముందు తరం వాడు', 'రావణుడి కళ్లు వైట్‌వాకర్‌లా ఉన్నాయి', 'అది వైకింగ్‌కి టార్గేరియన్‌కి పుట్టిన క్రాస్ బ్రీడ్.. లైగర్' అంటూ విచిత్రమైన కామెంట్స్ చేశారు. మరి కొందరైతే 'రావణుడు ఏటి తైమూర్‌లా ఉన్నాడు', 'రావణుడిని మొగల్‌గా మార్చేశారు' అంటూ ట్వీట్స్ చేశారు. కొందరైతూ పాక్ ఉగ్రవాదిలాగగా రావంణుడు ఉన్నాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. పాత సినిమాలో ఎన్టీఆర్ పాత్రను, సైఫ్ పాత్రను చూపుతూ విమర్శలు చేస్తున్నారు. ఇలా పాత్రలను అపహాస్యం చేస్తే ఊరుకునేది లేదని ఓం రౌత్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానిస్తున్నారు.

---

# విజయ్‌తో ముద్దు సీన్ బాగా కలవరపడ్డా

### ఏడ్చిన రోజులు ఉన్నాయి: రష్మిక



దేశవ్యాప్తంగా పాపులారిటీ ఉన్న అతి కొద్దిమంది హీరోయిన్స్‌లో నటీమణుల్లో రష్మిక మందన్నా ఒకరు. దక్షిణాదిలో టాప్ హీరోయిన్‌గా ఉన్న ఈ బ్యూటీ అల్లు అర్జున్ 'పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో ఫ్యాన్ ఫాలోయింగ్‌ని సంపాదించుకుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్‌తో వరుస బాలీవుడ్ సినిమాలను కమిట్ అయ్యింది. ఈ తార నటించిన మొదటి బాలీవుడ్ చిత్రం 'గుడ్ బై' చిత్రం త్వరలో విడుదల కానుంది. దీంతో చిత్ర ప్రమోషన్స్‌లో మూవీ టీం తలమునకలై ఉంది. ఇందులో భాగంగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ సినిమా వల్ల ఏడ్చిన ఓ సందర్భం గురించి ఈ భామ తెలియజేసింది. విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ నటుల మధ్య మంచి స్నేహం ఏర్పడింది. అయితే.. వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తుందని జోరుగా ప్రచారం జరిగింది. ఈ రెండు సినిమాల్లోనూ లిప్ లాక్ సీన్లు ఉంటాయి. ముఖ్యంగా 'డియర్ కామ్రేడ్'లో చేసిన ముద్దు సీన్ కారణంగా విజయ్, రష్మికపై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. పబ్లిసిటీ కోసమే ఆ ముద్దు సీన్ సినిమాలో పెట్టారని.. పాపులారిటీ కోసం ఏదైనా చేస్తారా అంటూ సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ చేశారు. దాంతో చాలా రోజులు పీడ కలలు వచ్చేవని తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో రష్మిక తెలిపింది. 'మొదటి సినిమాలో ముద్దు సీన్‌పై అంతా ట్రోలింగ్ జరగలేదు. కానీ.. డియర్ కామ్రేడ్ సినిమాలోని ముద్దు సీన్‌పై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. పబ్లిసిటీ కోసమే చేశారంటూ చాలా మంది విమర్శలు చేశారు. దాంతో చాలా బాధ పడ్డాను. ఆ బాధ కొన్ని నెలల పాటు అలాగే ఉంది. అవి చాలా బాధాకరమైన రోజులు. ఆ సమయంలో నా గురించి నేనే చాలా బాధాకరమైన విషయాలను చదివాను. దాంతో చాలా రోజుల పాటు పీడ కలలు వచ్చేవి. అందులో.. అక్కడ నేను ఒక్కదాన్నే ఉన్నట్లు అనిపించేది. ప్రతి ఒక్కరూ నాకు వెన్నుపోటు పొడుస్తున్నారని అనిపించేది. ఆ కల దాదాపు ప్రతి రోజు వచ్చేది. అది నిజమో, కాదో అర్థమయ్యేది కాదు. అలాంటి పిచ్చి కలలతో నిద్ర లేచి.. బెడ్ మీదనే కూర్చుని ఏడ్చేదాన్ని.. అయితే.. ఈ విషయాల గురించి నా తల్లిదండ్రుల గురించి తెలియకుండా జాగ్రత్త పడ్డాను. ఎందుకంటే.. వారికి ఇలాంటి విషయాలు అంతగా తెలియదు. నా కారణంగా వారు బాధ పడడం నాకు ఇష్టం లేదు' అని తెలిపింది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com